మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 6 డిసెంబరు 2024 పేజీలు 8

- సొంత నిధులతో సి-డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు
- పాలమూరు యూనివర్సిటికి రూ. 100 కోట్లు :
- రైతు, మహిళా సంక్షేమమే లక్ష్యంగా...
- ప్రజా ప్రతినిధులకు వెనుదన్నుగా...
- మంత్రి పదవి వద్దు... మానవ వనరులే ముద్దు
- సూర్యతో ఎమ్మెల్యే యెన్నం ముఖాముఖి



# పాలమూరు పాలనలో యెన్నం మార్క్

"ఆయన అందరు ఎమ్మెల్యేలా కాదు, సన్మానాలు, సత్కారాలు, పబ్లిసిటి అంటే అంతగా నచ్చదు. అభివృద్ధి అంటే బిల్డింగ్‌లు కట్టడం కాదు? మానవ వనరుల అభివృద్ధే ధ్యేయం. అందుకు విద్య అత్యంత ప్రధానం అంటారు. ఆ దిశగా ఆయన రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్నారు. అన్ని వర్గాలను కలుపుకొని పోయి కులమతాలు, రాజకీయలకు అతితంగా పనిచేస్తు ప్రజలచే శభాష్ అనిపించుకుంటున్నారు. ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి మంత్రి పదవికి అన్ని అర్హతలు ఉన్నా తనకు ఎలాంటి ఆశలు లేవు అని కావాలంటే ఎమ్మెల్యే పదవిని త్యజిస్తాను అని తెల్చి చెప్పారు. ఆయననే మన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి".

– మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :











విద్యావంతుడైన యెన్నం శ్రీనివాస్‌రెడ్డి రాజకీయాలకు రాకముందు ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నత స్థాయి అధికారిగా పనిచేశారు. ఆ తరువాత రాజకీయాల్లోకి వచ్చి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేగా తనదైన మార్క్ పరిపాలన సాగిస్తున్నారు. దివంగత ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి ఆకస్మిక మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో యెన్నం బిజెపి తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. టిఆర్‌యస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా యెన్నం శ్రీనివాస్‌రెడ్డి రాజకీయంగా క్రియాశీలంగా లేరు. మహబూబ్‌నగర్‌లో జరుగుతున్న అరాచక పాలన, మంత్రి గుత్తాధిపత్యం కారణంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోసం జల్లెడ పట్టగా యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మంచితనం, పరిపాలన సామార్థ్యం కారణంగా అనూహ్యంగా మహబూబ్‌నగర్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలో దిగి శ్రీనివాస్‌గౌడ్‌ను ఓడించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాము అని ఎన్నికల మెనిఫెస్టోలో హామీ ఇవ్వగా ఇక్కడ మహబూబ్‌నగర్‌లో ప్రశాంత వాతావరణం కల్పిస్తాను అని ఎమ్మెల్యే యెన్నం ఏడవ హామీగా ఇచ్చి దీన్ని అమలు చేస్తు ఒక ప్రక్క ప్రశాంత వాతావరణం, మరో ప్రక్క అభివృద్ధికి శ్రీకారం చుట్టారు.

**సొంత నిధులతో సి-డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు :**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో వెనుకబడిన తనాన్ని రూపుమాపేందుకు మానవ వనరుల అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారు. తన కాన్సెప్ట్‌ను ప్రజలు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యే యెన్నం తన సొంత నిధులతో సి-డెవలప్‌మెంట్ సెంటర్‌ను నెలకొల్పారు. ఈ సెంటర్‌లో ఎంసెట్ కోచింగ్ కోసం నిరుపేద విద్యార్థులు దాదాపు 200 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. కులమతాలకు అథితంగా అన్నివర్గాల నిరుపేద, నిరుద్యోగ యువతి, యువకులు శిక్షణ పొందుతు న్నారు. విద్యతోనే మానవ అభివృద్ధి సాధ్యమని గట్టిగా నమ్మె వారిలో యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మొదటి వరసలో ఉన్నారు. అందుకు తన అధికారాన్ని పేదల కోసం, విద్య వ్యాప్తి కోసం ఉపయోగిస్తున్నారు.

**ఎమ్మెల్యే చొరవతోనే పాలమూరు యూనివర్సిటీకి రూ. 100 కోట్లు :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన

2లో

**మంత్రి పదవి వద్దు... మానవ వనరులే ముద్దు :**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఏనాడు కూడా పదవులను ఆశించలేదు. నీళ్ళు, నియమకాలు, నిధుల పేరిట అధికారంలోకి వచ్చిన టిఆర్‌యస్ ప్రభుత్వం తరువాత తమ వ్యక్తిగత ఏజెండాను అమలు చేయడంతో యెన్నం శ్రీనివాస్ రెడ్డి దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఎలాగైన టిఆర్‌యస్‌ను ఓడించాలని కసితో కాంగ్రెస్‌లో చేరిన ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. పార్టీలోని అనేక మంది జాతీయ రాష్ట్ర నాయకులతో సత్సంబంధాలు కలిగిన యెన్నం ముఖ్యమంత్రితో కూడా సన్నిహిత సంబందాలు సాగిస్తున్నారు. మంత్రి పదవి వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్న సందర్భంలో తనకు ఎలాంటి ఆశలు లేవు అని, అభివృద్ధి అంటే కేవలం బిల్డింగ్‌లు కట్టడమే కాదు అని, మానవ వనరుల అభివృద్ధి జరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యము అని భావిస్తున్నారు. ఇది విద్యతోనే సాధ్యమౌతుందని భావించి మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట

### - కుచ్చర్‌కల్‌లో.. పాఠశాల ప్రహరీ గోడను ప్రారంభించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారం రాజాపూర్ మండలంలోని కుచ్చర్ కల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల కోసం మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికై పది లక్షల రూపాయలు వెచ్చించిన్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే సొంత ఖర్చులతో బూట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా మురుగునీటి కాలువలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కుచర్కల్ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలిచారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందిస్తున్న బ్యాంకు రుణాలను ఈనెల 21వ తేదీ లోపు పూర్తి గా గ్రౌండింగ్ చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న బ్యాంకు రుణాలు డిసెంబర్, 21 నాటికి వందశాతం గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి బ్యాంకర్లను ఆదేశించారు గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్లతో ప్రత్యేక జిల్లా స్థాయి సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 21న వనపర్తి జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందులో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన యం.ఎస్.యం.ఈ, పి.యం. ఈ .జి.పి, స్టాండ్ అప్ ఇండియా, ముద్ర, ప్రధానమంత్రి విశ్వకర్మ, సంక్షేమ శాఖలకు సంబంధించిన సబ్సిడీ రుణాలు, పి.యం స్వనిధి లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. అందువల్ల ఆయా పథకాల కింద 2019 నుండి దరఖాస్తు చేసుకొని మంజూరు చేయని దరఖాస్తు దారులకు రుణాలు మంజూరు చేసి చెక్కులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి అన్ని రుణాలు గ్రౌండింగ్ చేయించాలని ఆదేశించారు. ఒక్కో బ్యాంకుకు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన లక్ష్యాల పై సమీక్ష నిర్వహించారు. లక్ష్యాలు వంద శాతం పూర్తి కావాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్, నాబార్డ్ డి డి యం షణ్ముఖ చారి, సి.జి.టి.యం.ఎస్.ఈ మూర్తి, పి.డి డిఆర్డిఏ ఉమా దేవి, బ్యాంక్ మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రపంచ మృతిక దినోత్సవం



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మృత్తిక దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం తోపాటు గాజర గ్రామాలలోని రైతులకు మట్టి పరీక్ష కోసం నమూనాలని సేకరించే పద్ధతిని వివరించడం జరిగింది. దీంతోపాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు భూమి ఆరోగ్యం మరియు రక్షణ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని వ్యవసాయ విస్తరణ అధికారులు జైపాల్ శ్రావణి రైతులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు భోజన వసతి కల్పించిన చైర్మన్ బీరం మాధవరెడ్డి




**అచ్చంపేట ఏజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ మిని స్టేడియంలో జరుగుతున్న సి వి కె నియోజవర్గ స్థాయి క్రికెట్ పాల్గొంటున్న క్రీడాకారులకు %డ% అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు వారి సతీమణి సి బి ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి తన వంతు సహాయంగా 13 రోజుల పాటు అక్కడి క్రీడాకారులకు మరియు క్రీడాభిమానులకు భోజన వసతి కల్పించారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని క్యాతన్ పల్లి గ్రామం లో కీ “శే “మెతుకు ఆంజనేయులు శెట్టి గారి జ్ఞాపకార్థం తో నిర్వహిస్తున్న క్యాతన్ పల్లి ప్రీమియర్ లీగ్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా” ప్రసాద్ శెట్టి, మరియు గ్రామ పెద్దలు, మండల క్రీడాకారులు పాల్గొని, టోర్నమెంట్ ని ఓపెనింగ్ చేశారు. ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 50000/ రెండవ బహుమతి 30000/ ఉంటుంది. స్పాన్సర్ సునంద మల్టీ స్పెషల్ హాస్పిటల్ వారు అలాగే క్రీడా స్ఫూర్తి తో నిజాయితీ గా ఆడి గెలవాలి అని మోనేష్ చారి ఆర్గనైజర్ కోరారు.

## చిన్నారులకు అండగా నిలిచిన గొల్లకురుమ సంఘ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో ఆటో నడుపుతు జీవనం కొనసాగిస్తున్న నార్లకట్ల శేఖర్ యాదవ్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. అలాగే అతని భార్య మూడు సంవత్సరాల క్రితం చనిపోవడం జరిగింది. దీంతో పిల్లలు అనాథలు అయిపోయారు. ఈ విషయం తెలుసుకున్న గొల్లకురుమ సంఘ%శీ% నాయకులు శేఖర్ కుటుంబానికి మీకు అండగా ఉన్నామని పిల్లలకు ధైర్యం చెప్పి సంఘ%శీ% ఆధ్వర్యంలో పిల్లలకు 50వేల చెక్కు, 50బియ్యంను అందించారు, ఈ కార్యక్రమంలో గొల్ల కురుమల సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## పాలమూరు పాలనలో యెన్నం మార్క్

(మొదటిపేజీ తరువాయి)





తర్వాత ఏడాది కాలంలోనే మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటికి 100 కోట్లు కెటాయించడం విశేషం. ఇక్కడి యూనివర్సిటీలో లా కాలేజ్ కూడా మంజూరు చేయడం గమనార్హం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఒత్తిడి తెచ్చి విద్యా పరంగా మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేయడం కోసం పాలమూరు యూనివర్సిటికి నిధులు కెటాయించాలని యెన్నం చొరువతోనే ఈ నిధులు మంజూరు అయినట్లు తెలుస్తుంది. యూనివర్సిటి పరిధిలో విద్యార్థుల సౌకర్యార్థం కొత్తగా 2 హాస్టళ్లను మంజూరు చేయించారు. ఐటి సెంటర్ ఏర్పాటు కోసం రూ॥ 44 కోట్లతో కెటాయించారు.



**రైతు, మహిళా సంక్షేమమే లక్ష్యంగా...**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో పేద ప్రజలు, మహిళలు, రైతులు, బాగుపడాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆశిస్తుస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ పరంగా అనేక పథకాలు అమలు అవుతున్నాయి అని తెలిపారు. రైతులకు రైతు భరోసా, రుణమాఫి విషయంలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసుకున్నది అన్నారు. మహిళల ఆర్థిక అభ్యున్నతి ధ్యేయంగా మహిళాసంఘాలకు విరివిరిగా రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మహిళలు రైతులు ఆర్థికంగా ఎదిగినప్పుడే తమ కాళ్ళపై తాము నిలబడే అవకాశం ఉంటుందన్నారు.

**ప్రజా ప్రతినిధులకు వెనుదన్నుగా...**

గతంలో టిఆర్‌యస్ హయాంలో అధికారికంగా ఏ కార్యక్రమం చేపట్టినా అప్పటి పాలకులు తామే ముందుంటాము అని తమ కనుసన్నల్లో ప్రజా ప్రతినిధులచే పనులు చేయించారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటితో పాటు మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయితిలకు ప్రజా ప్రతినిధులుగా ఉన్న వారిని ఎలాంటి అంక్షలు విధించ కుండా ఎవరి పనులు వారు చేసుకొనేలా స్వేచ్ఛ కల్పించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి తన రాజకీయ ప్రతిభను చాటి మూడు చైర్మన్ పదవులను సాధించారు. ఇప్పటికే రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ పదవి ఈ జిల్లాకు ఉండగా, మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ పదవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి మహబూబ్‌నగర్‌కు దక్కెలా విశేష కృషి చేశారు. మున్సిపాలిటీలో మేజార్టీ స్థానాల్లో టిఆర్‌యస్ కౌన్సిలర్లు ఉండగా వారందరిని తమవైపుకు తిప్పుకొని చైర్మన్ గిరి కాంగ్రెస్ ఖాతాలో పడేలా చేశారు. ఇప్పుడు ఉన్న ప్రజా ప్రతినిధులకు ఆయన వెనుదన్నుగా ఉన్నారు.

# కొలువుదీరిన నూతన మార్కెట్ కమిటీ



**నవాబుపేట మేజర్ న్యూస్:** నిన్న మండల కేంద్రంలోని బాలాజీ మార్కెట్ యార్డ్ లో ఘనంగా నూతన మార్కెట్ చైర్మన్ గా పోమాల్ గ్రామానికి చెందిన హరలింగం,వైస్ చైర్మన్ గా కొల్లూర్ కి చెందిన తులసి రామ్ నాయక్,డైరెక్టర్లుగా రుద్రారం వెంకటేష్ యాదవ్, కొత్త నరేష్,తోకల పద్మమ్మ, నర్సింలు,శంకర్ నాయక్,కోస్గి ప్రభాకర్, పిట్టల లాలయ్య, పురుషోత్తం రెడ్డి, జమీరుద్దీన్, శివకుమార్, రొక్కం చంద్రకాంత్, రొక్కం రాఘవేందర్, ముఖ్యఅతిథిగా జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి, నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దుష్యంత్ రెడ్డి, గౌరవ అతిథిగా మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి హాజరైనారు. ఈ సందర్భంగా జడ్చర్ల శాసనసభ్యులు రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎవరికి ఎలాంటి పని ఉన్న తప్పకుండా చేసుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ఇప్పటికే నియోజకవర్గానికి చాలా రకాలైన నిధులు తేవడం జరిగిందని,అన్ని రంగాలలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు.గౌరవ అతిథి వాటి శ్రీహరి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజ్ వర్గానికి చెందిన హరలింగానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ఇచ్చినందుకు అనిరుద్ రెడ్డికి ధన్యవాదాలని,ప్రతి కార్యకర్త నిబద్ధతతో ఉండాలని,పని చేస్తూ పోతే పదవులు అవే వస్తాయి అని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని పేర్కొన్నారు.నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ హరలింగ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు చైర్మన్ పదవిని ఇచ్చినందుకు శాసనసభ్యులు అనిరుద్ రెడ్డికి,దుష్యంత్ రెడ్డి లకు రుణపడి ఉంటానని,మండల కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీ కొరకు అహర్నిశలు కృషి చేస్తానని,ప్రమాణ స్వీకార మహోత్సవానికి విచ్చేసిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్పీ వెంకటేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీహరి,రంగారావు దొర,టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్,కోఆర్డినేటర్ ధర భాస్కర్,వాసు యాదవ్,జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ లింగం నాయక్,నవాజ్ రెడ్డి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు హాజర్ అలీ,రాష్ట్ర మత్స్యశాఖ నాయకులు కొండల్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రేమ్ చంద్,మండల బీసీ అధ్యక్షుడు బంక మల్లేష్ యాదవ్ కొల్లూరు ఖాజా మైనుద్దీన్,కారుకొండ భూపాల్ రెడ్డి,గురుకుంట రవీందర్ రెడ్డి,పోమాల్ రమేష్ గౌడ్,మీనాక్షి,అంబదాస్,నీల్య నాయక్,మాజీ ఎంపిటిసి నరసింహులు,చౌడూర్ మాజీ సర్పంచ్ వెంకటేష్,రాజశేఖర్,మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నీలకంఠ,కొల్లి నర్సింలు,శిర్ప సత్యం,పోమాల్ నరేష్,పొమాల్ ఆంజనేయులు,ధర్పల్లి మచ్చేందర్,తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు ఉంటే సవరించాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పరిశీలించి తప్పులు ఉంటే సవరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.గురువారం మయూరి ఎకో పార్క్ సమావేశ మందిరం లో తహశీల్దార్ లు,ఎం.పి.డి. ఓ లు,మండల ప్రత్యేక అధికారుల తో నిర్వహించిన సమావేశంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే,ధరణి,సి.ఎం.కప్,గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్, ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, గ్రామపంచాయతీ వార్డ్ వారీగా డేటాను కుటుంబాల సంఖ్య పరిశీలన చేయాలని,తప్పులు ఉంటే సరి చేయాలని పంచాయతీ కార్యదర్శులు, ఎం.పి.డి.ఓలు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులను మండలంల వారీగా సమీక్షించారు. ధరణి పోర్టల్‌లో 585 దరఖాస్తులు పెండింగ్ పరిష్కరించాలని తహసీల్దార్ లను ఆదేశించారు. ఓటర్ జాబితా సవరణలో భాగంగా వచ్చిన ఫారం 6,7,8 దరఖాస్తులు పెండింగ్ పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం గుర్తించిన పోలింగ్ కేంద్రాల జాబితా జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఆమోదంతో ఈనెల 7వ తేదీన ముసాయిదా జాబితా ప్రచురించాలని ఎం.పి.డి.ఓలను ఆదేశించారు. ఈ నెల 7 నుంచి 12 వరకు అభ్యంతరాలను,సూచనలు స్వీకరించాలని,జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం తో ఈ నెల 17 న తుది జాబితా ప్రచురించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు ఆప్ ప్రారంభించినట్లు,ఇందుకు సంబంధించి మార్గదర్శకాల ప్రకారం వివరాలు నమోదు చేయాలని అన్నారు. సి.ఎం.కప్ పోటీలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన బీఆర్ఎస్వీ నేతలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** భారాసా పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురువారం రేవల్లి మండలం కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది..విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. పాఠశాలలో ఆహార సమస్యలు రాకుండా చూడాలని పాఠశాల సిబ్బందికి తెలియజేయడం జరిగింది...కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా ఇంచార్జి శివ యాదవ్, జిల్లా కో ఆర్డినేటర్ హేమంత్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్, అమరేందర్, శివ ప్రసాద్, లక్ష్మణ్ గౌడ్, నవాజ్, షరీఫ్, అఖిలేందర్, మన్సూర్, యాదగిరి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు..

## యువజన కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముడావత్ శ్రీనివాస్ నాయక్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలంలోని బుడ్డతాండ గ్రామానికి చెందిన ముడావత్ శ్రీనివాస్ నాయక్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా గెలుపొందారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని జిల్లాలోని ప్రతి గడపగడపకు చేరే విధంగా తమ కృషి ఉంటుందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అదే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తమ గెలుపుకు దిక్సూచి అయిన నాగర్ కర్నూల్ డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డా. వంశీకృష్ణ కి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. నన్ను ఈ స్థాయికి ప్రోత్సహించిన యూత్ కాంగ్రెస్ నాయకులు చత్రునాయక్, కొణిదెల రాము, విఘ్నేష్, పవన్ వినోద్, జాను, నరసింహ శ్రీకాంత్ మరియు తాలూక నాయకులకు మండల నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కుల్కచర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా కొటల చిన్నయ్య నియామకం



**గండీడ్ మేజర్ న్యూస్:** కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ పిఎసిఎస్ చైర్మన్‌గా పని చేసిన కొటల చిన్నయ్యను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల్కచర్ల మార్కెట్ కార్యకలాపాలను మెరుగుపరిచేందుకు చైర్మన్ తో కలిసి పని చేస్తానని, నాపై నమ్మకంతో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన శశి కుమార్ గౌడ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రైవేట్ హాస్పిటల్ నిరుపేదల బాధల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శశి కుమార్ గౌడ్ గురువారం నాగర్ కర్నూల్ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. జిల్లాలోని పర్మిషన్ లేని ప్రైవేట్ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్పిటల్ లో జరుగుతున్న అవకతోకలపై కలెక్టర్ కు వివరించినట్లు శశి కుమార్ గౌడ్ తెలిపారు, ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రజల రక్తం తాగుతున్నారని కలెక్టర్‌కు విన్న మించినట్లు తెలిపారు, ప్రైవేటు ఆసుపత్రులపై ప్రత్యేక నిగా ఉంచాలని కలెక్టర్‌ను కోరినట్లు శశి కుమార్ గౌడ్ తెలిపారు, ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాధగోని నాగార్జున గౌడ్, సత్యం తదితరులు ఉన్నారు.

# సారవంతమైన భూమితోనే మానవ భవిష్యత్తు

### - మొజెర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డాక్టర్ పిడిగం సైదయ్య



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** రోజురోజుకు తరిగిపోతున్న భూసారం, ప్రపంచ ఆహార భద్రతకు పెను ముప్పుగా మారుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ తన వంతుగా భూసారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని మొజల్లోని ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య పిలుపునిచ్చారు. డిసెంబర్ ఐదో తేదీన ప్రపంచ మృతిక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిం చారు. సాధ్యమైనంత వరకు సేంద్రియ, సహజ పద్ధతులను అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమి అందించే ఏకైక లక్ష్యంతో సమిష్టి కృషిగా ముందుకు నడవాలని పేర్కొన్నారు. సేంద్రియ, రసాయన ఎరువులను సమతుల మోతాదులో వాడితే కొంత మేరకు లక్ష్యం సాధించినట్లేనని చెప్పారు. కేవలం ప్రధాన పోషకాలున్న రసాయన ఎరువులు వాడటం వల్ల తినే ఆహారంలో సైతం కేవలం మూడే పోషకాలు ఉండి మానవాళి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని అందుకే సముద్ర పోషకాల్ని పంటలకు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆహార భద్రత, జీవవైవిధ్యం మరియు వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో ఆరోగ్యకరమైన నేలలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. ప్రపంచ నేల క్షీణతను పరిష్కరించాల్సిన ఆవశ్యకతతో పాటు స్థిరమైన భూ నిర్వహణ మరియు నేల పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, డా. షహనాజ్, బి. రాజశేఖర్ (విద్యార్థి వ్యవహారాల ఇన్చార్జ్), డాక్టర్ జె. శంకరస్వామి, డాక్టర్. జి. విద్య, డాక్టర్. పి. గౌతమి, శ్రీమతి టి. బేబీరాణి, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు %ఖ+ ఒ% డిప్లొమా విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల యువత ఉపాధ్యక్షుడిగా లక్ష్మయ్య యాదవ్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలలో మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా తిమ్మయ్య పల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్య యాదవ్ ఎన్నిక కావడం జరిగింది.లక్ష్మయ్యకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## విజయవంతమైన నేత్ర వైద్య శిబిరం



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి లయన్స్ క్లబ్ మరియు రాంరెడ్డి కంటి ఆసుపత్రిల సంయుక్త అద్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైనట్లు నేత్ర వైద్యులు భాస్కర్ గౌడ్ తెలిపారు.గురువారం కోస్గి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన నేత్ర వైద్య శిబిరం లో మండల పరిధిలోని సుమారు 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 20 మందికి కంటిశుక్లాల లోపాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు.వీరికి ఉచిత కంటి అపరేషన్ల నిమిత్తం మహబూబ్ నగర్ లోని రాంరెడ్డి కంటి వైద్యశాలలో ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కోస్గి లయన్స్ క్లబ్ అధ్యక్షులుపూర్ణచంద్రయాదవ్, జిల్లా వైస్ క్యాబినెట్ సభ్యులు బెజ్జు వెంకట్రాములు, వెన్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్నా నాగరావు నామాజీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని సింగారం చౌరస్తా ద్వారకా సెంట్రల్ స్కూల్ దగ్గర గురువారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొట్టుకున్నాయి. నారాయణపేట నుంచి కొత్తకోటకు బిజెపి మీటింగ్ కోసం బయలుదేరిన రాష్ట్ర బిజెపి నాయకులు నాగురావు నామాజీ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని చూసి వెంటనే కారు దిగి పరామర్శిం చారు. ప్రమాదానికి గురైన క్షతగాత్రులు పలువురి సహాయం తో తానే స్వయంగా పట్టుకొని వ్యాన్లో ఎక్కించి స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది. అక్కడ ఉన్న స్థానికులు నాగురావు నామాజి కి కృతజ్ఞతలు తెలిపడం జరిగింది.


**అడిషనల్ కలెక్టర్ (R) (SCDD) చైర్మన్**
**జిల్లా కొనుగోలు కమిటీ, జోగులాంబ గద్వాల జిల్లా**

Rc.No.A3/22/2024 **షార్టు టెండరు ప్రకటన** తేది. 05-12-2024

2024-25 సంవత్సరానికి జిల్లాలోని ప్రభుత్వ SC హాస్టళ్లకు దిగువ తెలిపిన మెటీరి యల్స్ సరఫరా చేయడానికి ప్రముఖ సంస్థల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూళ్ల ఫారాలను జిల్లా SC అభివృద్ధి అధికారి (SCDD) జోగులాంబ గద్వాల వారి కార్యాలయం నుండి 05.12.2024 నుండి 09.12.2024 వరకు ఉ. 10.30 గం. నుండి సా.4.00 గం. వరకు కార్యాలయ వేళలలో స్వయంగా పొందవచ్చును. ఇందుకుగాను Dist. SC Development Officer, (SCDD), Jogulamba Gadwal పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో రూ.2000/- (నాన్-రిఫండబుల్) చెల్లించవలెను, అవసరమైన బయానా మరియు కావలసిన డాక్యుమెంట్లతో పాటు సిల్డ్ టెండర్లు Addl. Collector (SCOD), Jogulamba Gadwal వారి చిరునామాకు SC అభివృద్ధి అధి కారి (SCDD) జోగులాంబ గద్వాల వారి కార్యాలయంలోని టెండరు బాక్సులో 9.12.2024 సా 4.00గం. వరకు స్వీకరించబడును/ డిపాజిట్ చేయవలెను. సీల్డ్ టెండర్లు అడిషనల్ కలెక్టర్/చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, జోగులాంబ గద్వాల జిల్లా వారిచే అడిషనల్ కలెక్టర్ చాంబర్లో కమిటీ సభ్యులు, టెండరుదారులు మరియు వారి అధీకృత ప్రతినిధుల సమక్షంలో 9.12.2024న సా.5.00 గం.కు తెరువబడును, ఎలాంటి కార ణాలు తెలియజే యకుండానే ఏదేని టెండరు(ల)ను అంగీకరించడానికి లేదా తిరస్క రించడానికి అడిషనల్ కలెక్టర్, జిల్లా కొనుగోలు కమిటీ హక్కు కలిగి ఉన్నారు.

**కావలసిన మెటీరియల్ పేర్లు**

| క్ర. సం. | కొనుగోలు చేయడానికి ప్రతిపాదించబడిన మెటీరియల్ పేరు | కావాల్సిన పరిమాణం | అన్ని వివరాలు | బయాన |
|---|---|---|---|---|
| 1) | టవల్స్ పెద్దసైజు (ఉత్తమ నాణ్యత) స్వెటర్లు మరియు మంకీ క్యాప్స్, ఉలెన్ బ్లాంకెట్స్ | 2240 | టెండరు ఫారంలో తెలియజేయబడినవి | రూ.50,000/- |
| | స్కూల్ బ్యాగ్స్ (ఉత్తమ నాణ్యత). | 1920 | టెండరు ఫారంలో తెలియజేయబడినవి | |
| 2) | ఒక జత స్కూల్ షూస్ బ్లాక్ (బ్రాండెడ్), ఒక జత స్పోర్ట్స్ షూస్ (బ్రాండెడ్). మూడు జతల సాక్సులు (ఉత్తమ నాణ్యత), క్లిప్పర్స్ (బ్రాండెడ్) | 1920 | టెండరు ఫారంలో తెలియజేయబడినవి. | రూ.50,000/- |
| 3) | స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు మరియు స్టీల్ పాత్రలు | 2240 | టెండరు ఫారంలో తెలియజేయబడినవి. | రూ.20,000/- |
| | స్టీల్ టిఫిన్ బాక్సులు | 320 | టెండరు ఫారంలో తెలియజేయబడినవి. | |
| | ప్లాస్టిక్ బకెట్లు (15/18 లీటర్లు) బ్రాండెడ్ మరియు ప్లాస్టిక్ మగ్గులు (1లీటరు) | 2240 | టెండరు ఫారంలో తెలియజేయబడినవి. | |
| | స్టీల్ కర్రీ బకెట్లు మరియు స్టీల్ బేసిన్లు, స్టీల్ కర్రీ స్పూన్లు, స్టీల్ హస్తములు, స్టీల్ సాంబార్ డొంగాలు | 85 | టెండరు ఫారంలో తెలియజేయబడినవి | |
| | స్టీల్ వాటర్ జగ్గులు | 170 | టెండరు ఫారంలో తెలియజేయబడినవి. | |
| | ప్రెస్టీజ్ కుక్కర్ (15 లీటర్లు) | 17 | టెండరు ఫారంలో తెలియజేయబడినవి. | |
| 4) | వాలీబాల్ నెట్‌తో, క్యారంబోర్డు కాయిన్స్‌తో మరియు పౌడర్ (పెద్ద సైజు), చెస్ బోర్డు సెట్ | 17 | టెండరు ఫారంలో తెలియజేయబడినవి. | రూ.10,000/- |
| | రింగ్ బాల్స్ మరియు స్కిప్పింగ్ రోప్స్ | 30 | టెండరు ఫారంలో తెలియజేయబడినవి. | |
| | హాస్టల్ రిజిస్టర్లు ( 24 రిజిస్టర్లు -1 సెట్) | 17 సెట్లు | టెండరు ఫారంలో తెలియజేయబడినవి. | |

సం/- అడిషనల్ కలెక్టర్ (R) / చైర్మన్ (SCDD) తరపున
జిల్లా కొనుగోలు కమిటీ, జోగులాంబ గద్వాల జిల్లా

# అకాల వర్షంతో తడిసిన ధాన్యం.. రైతుకు తీవ్ర నష్టం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేటలో గురువారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షంతో రైతుల వరిదాన్యం తడిసి ముద్దైంది. దాంతో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారు. నారాయణపేట వ్యవసాయ మార్కెట్లో భారీ వర్షం కురియడంతో అమ్మడానికి తీసుకువచ్చిన ధాన్యం కవర్లు కప్పినప్పటికి నీరు ప్రవహించడంతో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. అలాగే బస్తాల్లో ఉంచిన ధాన్యం సైతం తడిసి ముద్దైంది. మార్కెట్ లో వరి కి కొనుగోలు కేంద్రాల కన్నా మంచి ధర లభిస్తుండంతో రైతులు భారీగా వరిదాన్యాన్ని మార్కెట్ కు తీసుకువ స్తున్నారు. గత 15 రోజుల నుంచి వరి ధాన్యం మార్కెట్ కు పోటెత్తున్నది. అయితే గురువారం సైతం భారీ గా వరిదాన్యం రావడంతో అకాల వర్షం రైతులకు తీరని నష్టం కలిగించింది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## గద్వాల అసెంబ్లీ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ధరూర్ రవి



**ధరూర్ మేజర్ న్యూస్ :** ధరూర్ మండల కేంద్రానికి చెందిన ధరూర్ రవి యూత్ కాంగ్రెస్ గద్వాల అసెంబ్లీ జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈయన విద్యార్థి ఉద్యమాలలో, తెలంగాణ ఉద్యమం లో, గద్వాల జిల్లా సాధనోద్యమం లో క్రియాశీలంగా పని చేసి నేడు జరిగిన నేషనల్ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో గద్వాల అసెంబ్లీ జనరల్ సెక్రటరీగా ధరూర్ రవి ఎన్నికయ్యారు... ధరూర్ రవి ఎన్నిక పట్ల గద్వాల నియోజక వర్గం లోని అన్ని మండలాల యూత్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధరూర్ రవి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియచేస్తూ నాపై నమ్మకం ఉంచిన బాధ్యతను అందించిన జిల్లా యువతకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు...ప్రజా ప్రభుత్వం చేస్తూ అభివృద్ధి సంక్షేమ పతకాలను ప్రజల లోకి తీసుకుపోతాన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా జమ్మి మల్లేష్ ఎన్నిక



**రేవల్లి మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో గత సెప్టెంబర్ నెలలో జరిగిన సెల్ ఫోన్ ఆన్లైన్ లో యూత్ కమిటీ నియామకాన్ని సభ్యత్వాలు చేయించి, ఆన్లైన్ పద్ధతిలోనే మండల కార్యవర్గాన్ని ఎన్నుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కల్పించింది. ఈ అవకాశంలో జమ్మి మల్లేష్ 536 అధిక మెజారిటీతో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే మేఘారెడ్డి, పార్టీ నాయకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి అండదండలతో మండల యూత్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని, తన గెలుపునకు కారణమైన ఉమ్మడి మండలాల సత్యశీలా రెడ్డి, మండల అధ్యక్షుడు వాడల పర్వతాలకి, ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై పెట్టిన బాధ్యతను ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా కృషి చేస్తానని ఆయన మాట్లాడారు.

## బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు పొందిన అచ్చంపేట వాసి



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అంజయ్య గురువారం భారతదేశంలోనే బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డుకు ఎంపిక అయ్యారు. గ్లోబల్ స్కూల్ రీడర్స్ అనే అంతర్జాతీయ సంస్థ ప్రపంచంలోనే ఐదుగురిని బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డులకు ఎంపిక చేసింది అందులో భారతదేశ నుంచి తెలంగాణ రాష్ట్రం నల్లమల్ల ప్రాంతమైన అచ్చంపేట పట్టణానికి చెందిన అంజయ్య ఎంపికయ్యారు. దేశస్థాయిలో బెస్ట్ ప్రిన్సిపల్ గా అవార్డు పొందిన అంజయ్యను పలువురు అధ్యాపకులు ప్రశంసస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# దేవరకద్ర నియోజకవర్గంలో విజయవంతమైన భాజపా బైక్ ర్యాలీ

- కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనపై భాజపా బైక్ ర్యాలీ - ఆరు గ్యారంటీలు 420 హామీల అమలు కాంగ్రెస్ మోసలు

- బైక్ ర్యాలీలో ప్రజల సమస్యలు, రైతుల కష్టాలు - భాజపా నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి





**కొత్తకోట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలో భాజపా నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని వేముల గ్రామంలో ప్రారంభమైన బైక్ ర్యాలీ దేవరకద్ర, చిన్న చింతకుంట, కురుమూర్తి మీదుగా కొత్తకోట వరకు కొనసాగించి ముగించారు. ఈ బైక్ ర్యాలీలో ప్రజల సమస్యలు, రైతుల కష్టాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. కొత్తకోట పట్టణ కేంద్రంలో జరిగిన ముగింపు సభను ఉద్దేశించి కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల ముందు 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించడానికి భారతీయ జనతా పార్టీ ఆర్గారంటీలు 6 గ్యారంటీలు 66 మోసాలు అనే నిదానంతో ప్రజల ముందుకు వచ్చిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ప్రజల సొమ్ము దోచుకుంటుందని ఆరోపించారు. ఎన్నికల ముందు అంబేద్కర్ అభయ హస్తం పేరిట దళితులకు 12 లక్షల ఇస్తామని చెప్పి ఇవ్వలేదని.. ఈ హామీపై ఎమ్మెల్యేలు ఒంటరిగా దళితవాడలకు వెళ్లి బయటకు రాలేరని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ప్రభుత్వంపై పోరాడుతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలో ప్రతి గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేసి గెలవాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర క్రమశిక్షణ సభ్యులు నాగు రావు నామాజీ , జిల్లా మాజి అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి , అసెంబ్లీ కో కన్వీనర్ భరత్ భూషణ్ , సాయిరాం , రాధాకృష్ణ , మాధవ రెడ్డి , రవీందర్ రెడ్డి, రవి , సభ్యత్వ నమోదు ఇంచార్జ్ నారాయణ రెడ్డి , వివిధ మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరిరక్షణకు కృషి చేయాలి : మండల వ్యవసాయ అధికారి అనిల్



**లింగాల, మేజర్ న్యూస్:** భూసార పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల వ్యవసాయ అధికారి అనిల్ అన్నారు. గురువారం ప్రపంచ నేల దినోత్సవం లో భాగంగా మండల పరిధిలోని సురాపురం గ్రామ రైతు వేదికలో భూసార పరీక్షల ఆవశ్యకతపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పొలాలను తప్పనిసరిగా భూసార పరీక్షలను చేయించుకొని దాని ఆధారంగా ఎరువులు వాడాలని అన్నారు. భూసార పరీక్షలు పంటల దిగబడికి ఎంతగానో దోహదపడుతుంది అన్నారు. దిగుబడులు అధికం రావడానికి రసాయనిక ఎరువులు,పురుగుల మందులను ఎక్కువగా వాడుతున్నారని, వీటి వాడకం వలన భూమి సారం తగ్గుతుందన్నారు. దిగుబడులు ఆశించిన స్థాయిలో రావని సూచించారు. భూసార పరీక్షలతో ఎలాంటి భూమిలో ఏరకమైన పంటను సాగు చేసుకోవాలో తెలుస్తుందని వివరించారు. రసాయనిక ఎరువులు, మందులను తగ్గించి వాటి స్థానంలో వర్మీ కంపోస్టు, పశువులు,గొర్రెలు, మేకలు, కోళ్ళు, పందులు ఎరువుల లాంటి సేంద్రియ పోషకాలను వినియోగించడం వలన ఆశించిన స్థాయిలో దిగుబడులు వస్తాయని తెలిపారు. భూసంరక్షణలో భాగంగా ప్రతి మూడేళ్లకు ఒక సారి మట్టి పరీక్షలు చేయించాలని కోరారు. భూమి ఆరోగ్యం, భూమిలో ఉండే పోషకాలు భూసార పరీక్షల ఆవశ్యకత గూర్చి వివరించారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలో భూసార పరీక్షలు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ కుమార్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తిరుపతయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యాయామాన్ని. క్రీడలను. దినచర్యలో భాగంగా అలవాటు చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ఆసీస్ గంగ్వార్







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు వ్యాయామం, క్రీడలను దినచర్యలో భాగంగా సాధన చేయాలనీ వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ వసతి గృహ విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడోత్సవాలను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ స్థానిక ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడాప్రాంగణంలో జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. వసతిగృహ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు మెస్ ఛార్జిలను, కాస్మెటిక్ ఛార్జిలను 40 శాతం పెంచిందన్నారు. ప్రభుత్వం విద్యతో పాటు క్రీడాలకు ప్రధానత్య ఇస్తుందన్నారు. క్రీడాలు ఆడడం ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. వసతి గృహ అంతర్గత క్రీడా పోటీలలోనే కాకుండా ప్రభుత్వం, అసోసియేషన్ లు నిర్వహించునున్న మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొనాలని సూచించారు. దీనికొరకు సి.యం. కప్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వనపర్తి జిల్లా లోని వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోటీలలో బీసి వసతి గృహాల జిల్లా ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ పాఠశాల, కళాశాలలకు చెందిన 320 మంది విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పరుగు పందెం క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. విద్యార్థులు చురుగ్గా ఉండటానికి మంచి ఆహారం తో పాటు ప్రతిరోజూ వ్యాయామం అవసరమని, మంచి ఆహారం కొరకు అన్ని వసతి గృహాల్లో విద్యార్థుల ద్వారా మెస్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, నాణ్యమైన భోజనం కొరకు ఈ కమిటీ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల శాఖ జిల్లా అధికారి సుబ్బారెడ్డి,క్రీడల,యువజన శాఖ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, డీపీఆర్వో సీతారాం, పీడీ శ్రీకాంత్, పిఈటీలు వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

### - రాష్ట్ర ఆర్యవైశ్య చైర్మన్ మీడిదొడి శ్యాంసుందర్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్యులు విద్య, వైద్యం, వ్యాపార, రాజకీయ రంగాలలో రాణించినప్పుడే అభివృద్ధి సాధిస్తారని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్, శ్రీశైలం సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ అన్నారు. గురువారం అయిజ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ,వైశ్యులు సంఘటితంగా ఉంటూ, సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండా లని ఆయన సూచించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఓబయ్య శెట్టి తన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య పట్టణ యువజన సంఘం మహిళ విభాగం సంఘం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మేడిశెట్టి బాలస్వామి, గద్వాల పట్టణ అధ్యక్షుడు బిలకంటి రాము, నాయకులు బచ్చు నాగరాజు, మెతుకు భరత్ శెట్టి, బాబేష్ శెట్టి, వీరేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7న సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 7న శనివారం పట్టణంలోని బాపునగర్ అబయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి, శాంతి కల్యాణ మహోత్సవం ఉదయం 6గంటలనుండి వైభవంగా నిర్వహిస్తున్నట్లు సామాల మాణిక్యప్ప శ్రీనివాస్ అజయ్ లు తెలిపారు ఈసందర్బంగా ఉదయం గణపతి పూజ, పంచ గవ్యప్రాశన, రక్షాబం ధనం, మహాన్యాసపూర్వక అభిషేకం, సుబ్రహ్మణ్య స్వామి వారి బిల్వపత్రి పూజ రుద్రాహోమం,అనంతరం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రా హ్మణ్యస్వామి కళ్యా ణం, అన్నప్రసదవితరణ ఉంటుం దని భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికృపకు పాత్రులు కాగలరని కోరారు.

## సీఎం కప్ క్రీడలలో బాల బాలికలు పాల్గొనాలి



**నర్వ మేజర్ న్యూస్:** సీఎం కప్ 2024 సంబంధించి తేదీ 7 8 రెండు రోజులు గ్రామపంచాయతీలలో, మరియు 10,11,12 మూడు రోజులు మండల్ లెవల్ ఆధ్వర్యంలో, ఆ తర్వాత జిల్లాలో 16 నుండి 21 స్టేట్ లెవెల్ మీట్, 27నుండి 2జనవరి 2025 వరకు జరుగు క్రీడల గురించి సమావేశం నిర్వహించడ ౦మైనది. ఇట్టి సమావేశంలో ఎంపీడీవో, పీటీలు పాల్గొన్నారు. మరియు ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ అందరు పంచాయతీ కార్యదర్శులు ఈరోజు అన్ని గ్రామపంచాయతీలలో సీఎం కప్ గురించి చాటింపు జరిపించి అందరికీ తెలియజేయాలని తెలిపారు. ఇట్టి క్రీడల్లో పాల్గొన్న దలుచుకున్న యువకులు తమరి ఆధార్ కార్డుతో ఎన్రోల్ చేసుకోగలరు ఎన్రోల్ చేసుకున్న అభ్యర్థులు మాత్రమే క్రీడలో పాల్గొటకు అర్హులు కావున మండలంలోని యువకులు 16 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వరకు నైపుణ్యం గల క్రీడల్లో పాల్గొనుటకు దరఖాస్తు చేసుకుని పాల్గొనగలరని ఎంపీడీవో శ్రీనివాసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ మల్లారెడ్డి, ఎస్సై కుర్మయ్య, ఎంపీ ఓ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** క్రీడలతో మనిషికి మానసిక శారీరక ఉల్లాసం కలుగుతుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.గురువారం సేవలాల్ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలనుజిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి కాలేజీ మైదానంలో పోటీలను మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.సదాశివ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు వారు సేవాలాల్ చిత్ర పటానికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న బంజార సోదరులు భారీ ఎత్తులో క్రికెట్ పోటీల్లో పాల్గొనడానికి ఉత్సాహాన్ని కనబరచడం ఎంతో శుభసూచకం అని పేర్కొన్నారు. మొదటి రోజు క్రికెట్ పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన ఆటగాళ్ళందరిని పరి చయం చేసుకొని ఉత్సాహప రిచారు. విద్యార్థులు చదువులతో పాటు సమానం గా క్రీడలకు కూడా ప్రాదాన్య తను ఇవ్వవలసిందిగా సూచించారు. ఇలాంటి వేడుకలను క్రమంగా జరపవ లసిందిగా నిర్వాహకులను కోరారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లను వెలికితీసి రాష్ట్ర స్థాయి దేశ స్థాయిలో జరిగే పోటీలకు సన్నద్ధం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ ఎంపిపి చంద్రకాంత్ గౌడ్, ఉత్కూర్ విండో అధ్యక్షుడు వై.నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అసమర్ధత పాలనను ప్రజల్లో ఎండ కట్టాలి

### - మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అసమర్ధత పాలనను ప్రజల్లో ఎండగట్టాలని బిజెపి సీనియర్ నేత, మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆచారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే ప్రజాధనంతో ప్రభుత్వ సంబురాలు చేసుకుంటుందని ఎద్దేవా చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక అభివృద్ధి మార్చారని మండిపడ్డారు, ఏడాది పాలనలో ఇచ్చిన హామీలు, గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకులు స్పందించాలని పేర్కొన్నారు, నరేంద్ర మోదీ పదేళ్ల పాలనపై ఎక్కడైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు, కాంగ్రెస్ హామీలు-వైఫల్యాలపై ఇవాల్టి నుంచి రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఛార్జ్ షీట్ విడుదల చేస్తామని చెప్పారు, ఈనెల 8న కల్వకుర్తి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తామని, ప్రజాక్షేత్రంలో రేవంత్ ప్రభుత్వం చేసిన తప్పులను ఎండగడుతామన్నారు, కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మూటగట్టుకున్న పాపాలను, కాంగ్రెస్ సర్కారు కేవలం ఒక్క ఏడాదిలోనే మూటగట్టుకుందని పేర్కొన్నారు, ఏడాది పాలన గడిచినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేని అసమర్ధ ప్రభుత్వమని ఆరోపించారు, ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ యేన్నం శేఖర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, మాజీ జడ్పీటీసీ కండె హరి ప్రసాద్, నాయకుల గోరటి నరసింహ, బండల రామచంద్రారెడ్డి, దండు శ్రీనివాసులు, పెద్దయ్య యాదవ్, సురేందర్ గౌడ్, శ్రీకాంత్ సింగ్, మన్య నాయక్, బాలస్వామి, అమన్ గల్ మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, తదితరులు ఉన్నారు.

## సేవే పరమావధిగా పనిచేయాలి

### - ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా
### - అందరినీ కలుపుకొని దైవ కార్యక్రమాలు నిర్వహించాలి
### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** సేవే పరమావధిగా పనిచేయాలి అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నాడు పట్టణం లోని శివ శక్తి నగర్ లోని శివాలయం నూతన పాలకవర్గ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాలకమండలి సభ్యులతో దేవాలయ శాఖ ఇన్స్పెక్టర్ వీనాద్రి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ఈ దేవాలయాన్ని కాపాడుకుందామని, ఒక కుటుంబం మాదిరిగా అన్ని కులాల వారిని కలుపుకొని, అందరిని కలుపుకొని ముందుకు పోవాల్సిన బాధ్యత మీ పైన ఉందని, ఎలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమం చేపట్టినా అందరు కలిసి ఉత్సవంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఇక్కడ గత ఎన్నో సంవత్సరాలుగా మహా శివరాత్రి, శ్రీరామ నవమి పండుగను ఎంతో గొప్పగా నిర్వహిస్తారని, రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో దైవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని, దేవాలయ ప్రాంగణంలో అన్ని రకాల వసతులు ఏర్పాటు కోసం ప్రభుత్వం నుంచి ఎండోమెంట్ నుంచి కూడా అత్యధిక నిధులు మంజూరు చేసి దేవాలయ అభివృద్ధికి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకు ముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు, శివునికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వాదం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎల్లంగారి భరత్ కుమార్, వి.రాము, వెంకటయ్య, జగదీశ్వర్, పి.సోని, కె.కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు రైతు పండగలు... రైతులు బ్యాంకు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అప్పులు మాఫీగాక రైతులు బ్యాంకుల చుట్టూ ,వ్యవసాయ కార్యాల చుట్టూ తిరుగుతా ఉంటే సర్కారు మాత్రం అందరికీ మాఫీ చేసినామని రైతు పండుగలు ,ప్రజా పాలన ఉత్సవాల్లో ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి విమర్శించారు. గురువారం రోజు ఆ పార్టీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆయన మాట్లాడారు 40 వేల కోట్లు రైతు రుణమాఫీకి అవసరం ఉండగా అనేక షరతులు, నిబంధనలతో రైతు రుణ మాఫీ పొందకుండా కేవలం 20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. సగం మందికి మాత్రమే మాఫీ అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేసి రైతును రుణ విముక్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మేరకు రైతు భరోసా 15 వేలు వెంటనే రైతు ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ చేసేవరకు సిపిఎం పార్టీ ప్రభుత్వం పైన పోరాడుతుందని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ బాల్ రామ్ మాట్లాడారు రైతే రాజులు చేస్తామన్న వారు అధికారం పీఠం ఎక్కిన తర్వాత రైతు సమస్యను పట్టించుకోవడంలేదని విమర్శించారు. అనంతరం రైతు రుణమాఫీ చేయలని వినతి పత్రం జిల్లా వ్యవసాయ అధికారి అజయ్‌కుమార్ కు అందజేసారు. సిపిఎం నాయకులు మహేష్ కుమార్ గౌడ్ ,దస్తప్ప, కాశప్ప, మహేష్, బాలరాజ్ గౌడ్ ,సుదర్శన్ వెంకటేష్ తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## మనిషి పుట్టుకతోనే హిందూ ధర్మం పుట్టింది

### - ధర్మానికి ఆపద వేస్తే సహించవద్దు
### - స్వామి ఆది పరాశ్రీ స్వామి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మనిషి పుట్టుకతోనే హిందూ ధర్మం పుట్టిందని ఆధర్మానికి ఆపదవస్తే సహించవద్దని బిజ్వార్ మతం స్వామి ఆది పరాశర స్వామి అన్నారు.బంగ్లాదేశ్ లో హిందూ సాధువుల అక్రమ అరెస్టులను, హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో హిందూ సంస్థల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన స్వామి పరాశర శ్రీ స్వామి మాట్లాడుతు బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు,అరాచకాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.హిందువులు ధర్మం కోసం,దేశ హితం కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. బంగ్లాదేశ్ లో జరుగుతున్న అరాచకాలను చూసి అయిన కుహనా లౌకిక వాదులు కళ్ళు తెరవాలనీ హిందూ ధర్మ రక్షణకు పాటు పడాలని హితవు పలికారు.ముఖ్యంగా హిందువులు దర్గలను పుజించవద్దని సూచించారు. అరెస్టు చేసిన సాధువులను బేశరథుగా విడిచి పెట్టాలని డిమాండ్ చేశారు. హిందూ బంధువులపై దాడులను సహించబోమని తన ప్రసంగంలో పేర్కొన్నారు. పట్టణంలో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీ శ్రీ సత్యనారాయణ చౌరస్తాలో మనవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్. బి .రాంబాబు ,వి ఎచ్ పి నగర ఉపాధ్యక్షుడు కన్న శివకుమార్, నగర కార్యదర్శిప్రవీణ్,అయ్యప్ప సేవ సమితి జిల్లా అధ్యక్షుడు కాకర్ల భీమయ్య ,నగర సంచాలక్ డాక్టర్ .డి .మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో క్యాబ్ డ్రైవర్లకు న్యాయం చేయండి
## - 7న బంద్‌ను జయప్రదం చేయండి
## - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మహాలక్ష్మి ఫ్రీ బస్సు పథకం వలన నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య కోరారు. గురువారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత బస్సు పథకం ద్వారా కొన్ని వేల మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15000 ఇవ్వాలని, ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఓలా ఉబర్ రాపిడ్ ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీలర్ లను నిషేధించాలని తదితర 13 డిమాండ్లతో ఈ నెల 7వ తేదీన ఉదయం 10:30 గంటలకు హైదరాబాదులోని సుందరయ్య పార్కు నుండి ఇందిరా పార్క్ వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహబూబ్నగర్ జిల్లా నలుమూలల నుండి ఆటో, క్యాబ్ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా ప్రపంచ మృతిక దినోత్సవం



**అలంపూర్ మేజర్ న్యూస్ :** ఘనంగా ప్రపంచ వృత్తిక దినోత్సవం ఆలంపూర్ వ్యవసాయ అధికారినాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండల పరిధిలోని లింగన్వాయి రైతు వేదికలో ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా రైతులకు సమావేశము ఏర్పాటు చేసి భూమి యొక్క ప్రాధాన్యత, పంటల సాగుకు అనుకూలమైన నేలలు, భూసార పరీక్షల ఆవశ్యకత పై రైతులకు అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో ఏవో-నాగార్జున రెడ్డి, ఏఈఓ-నీలిమ, రైతులు పాల్గొన్నారు. భూమి మనకు ఇచ్చే అపారమైన ఓనర్లలో నేల ముఖమైనదని భవిష్యత్తు తరాలకు సుస్తీతమైన సార వంతమైన నేలను అందించడానికి ఇవి ఎంతో ఉపయోగపడతావని అన్నారు. అలాగే 22 రకాల నేలలలో తెలంగాణ సంపన్నం నల్ల ఎర్ర తీసుక నీళ్లలోని నేటి నిలువ సామర్థ్యాన్ని పోషకాలు అందుబాటును మెరుగుపరచాలన్నారు. పచ్చి రొట్టెల వాడకం జిలుగా జానకం పిల్లి పెసర ద్వారా నేల సారవంతమును పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. ఏఈఓ నీలిమ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడుగా చిట్టెం పురుషోత్తం రెడ్డి



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామానికి చెందిన చిట్టెం పురుషోత్తం రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గా ఎన్నికయ్యారు ఈయన విద్యార్థి ఉద్యమాలలో, తెలంగాణ ఉద్యమంలో, గద్వాల జిల్లా సాధనోద్యమం లో క్రియాశీలంగా పని చేసి నేడు జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో గద్వాల జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్నికయ్యారు పురుషోత్తం రెడ్డి ఎన్నిక పట్ల గద్వాల నియోజక వర్గం లోని అన్ని మండలాల యూత్ అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియచేస్తూ నాపై నమ్మకం ఉంచిన బాధ్యతను అందించిన జిల్లా యువతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### యువజన కాంగ్రెస్ గద్వాల్ అసెంబ్లీ అధ్యక్షుడిగా కుర్వ సురేష్



**ధరూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జోగులాంబ గద్వాల అసెంబ్లీ అధ్యక్ష ఎన్నికల్లో గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆశీస్సులతో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి ప్యానల్ తరపున యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడిగా కుర్వ.సురేష్ పోటీ చేయగా ఇతనికి 8200 ఓట్లు పోలింగ్ కాగా 3545 ఓట్లు చెల్లుబాటు కావడంతో ప్రత్యర్థి అభ్యర్థిపై కుర్వ సురేష్ గద్వాల్ అసెంబ్లీ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించాడు.దీంతో సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి తన గెలుపు కోసం కృషి చేసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ గద్వాల యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఓట్లు వేసిన,వేయించిన ప్రతి ఒకరికి రుణపడి ఉంటా నాపై పెట్టిన భాధ్యతలను ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా కృషి చేస్తానన్నారు.

## వెంచర్ స్కీం దారులకు ఇండ్ల పట్టాలు చూపించాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని బీసీ కాలనీ బీసీ కాలనీ సమీపంలో ఉన్న ప్రైవేటు వెంచర్ మాధవ నగర్ సర్వేనెంబర్ 582/2 లో చేసిన ఇళ్ల పట్టాల స్కీములో లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల రిజిస్ట్రేషన్ చేయించకుండా భూ యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి ఆరోపించారు. గురువారం లబ్ధిదారులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం ముందు, మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా కావస్తున్న టీం లబ్ధిదారులకు ఇప్పటివరకు భూ యజమానులైన ఎల్ల బాలస్వామి, ఎల్లా సుదర్శన్ కుమారులు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ చేయకుండా ఉన్నారని ఆరోపించారు. అప్పట్లో వెంచర్ కు సంబంధించిన స్కీములో లబ్ధిదారులు డబ్బులు ప్రతినెల కట్టి ఉన్నారని, భూ యజమానులు ప్లాట్ల పొజిషన్ చూపించకుండా ఉన్నారని తెలిపారు. ప్లాట్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నావని లబ్ధిదారులు తెలిపారు. అధికారులు స్పందించి మాధవ నగర్ వెంచర్లు తమకు ప్లాట్లు చూపించాలని అధికారులకు లబ్ధిదారులు కోరారు. లేనిపక్షంలో అట్టి భూమిలో తమకు సంబంధించిన ప్లాట్ లలో ఇండ్లు నిర్మాణం చేయుటకు సిద్ధంగా ఉన్నామని లబ్ధిదారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వెంకటేష్, ఆర్ఎన్ రమేష్, లబ్ధిదారులు కాంత రెడ్డి, కేజీ కృష్ణారెడ్డి, భరత్, చాకలి వెంకటేష్, ఆంజనేయులు, కటికే నరేందర్, మాల మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు స్వచ్ఛత మినరల్ వాటర్ మిషన్ వితరణ



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని అయ్యప్ప స్వామి దేవాలయమునకు దుబాయ్ నారాయణరెడ్డి కుమారుడు వెంకటేశ్వర్ రెడ్డి సూర్యచంద్ర ఫోన్ చేశాను ఆధ్వర్యంలో స్వచ్ఛత మినరల్ వాటర్ మిషన్ ను అయ్యప్ప స్వాములకు వితరణ చేశారు. గురువారం శ్రీ అయ్యప్ప స్వామి మాల ధరన ధరించిన స్వాములకు స్వచ్ఛత మినరల్ వాటర్ మిషన్ ను వితరణ చేశారు. ఈ సందర్భంగా దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు ఎల్లప్పుడూ మంచినీరు తాగేందుకు మినరల్ వాటర్ మిషన్ ను ఏర్పాటు చేయుటకు తన వంతుగా దేవాలయం నకు వితరణ చేస్తున్నప్పుడు తెలిపారు. భక్తులు, అయ్యప్ప స్వాములు మినరల్ వాటర్ మిషన్ను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గురు స్వామి మేడం కృష్ణయ్య స్వామి, క్యామ భాస్కర్ స్వామి, రమేష్ స్వామి, జాల్గి వెంకటేష్ స్వామి, రవికాంత్ స్వామి, రాజు స్వామి, పురేందర్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాల సందర్శించిన టిఆర్ఎస్వి నాయకులు



**గోపాల్పేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గురుకుల పాఠశాలను టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా సందర్శించినట్లు తెలిపారు హాస్టల్లో ఉన్న స్టోర్ రూమ్ కూరగాయల గదిని పరిశీలించి బాలికలకు మెనూ ఆధారంగా టిఫిన్ భోజనం అందించాలని బాత్రూ లు పరిశ్రమంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపాల్‌తో చర్చించారు కుళ్ళిపోయిన కూరగాయలు ఉన్నాయని ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువచ్చారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని విషపురుగులు కుక్కలు సంచరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు కుళ్లిపోయిన కూరగాయలతో వంట వండించకుండా నాణ్యమైన భోజనం బాలికలకు వడ్డించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా ఇన్చార్జి శివ యాదవ్ జిల్లా కోఆర్డినేటర్ హేమంతు శ్రావణ్ కుమార్ అమరేందర్ శివప్రసాద్ లక్ష్మణ్ గౌడ్ నవాజ్ షరీఫ్ అఖిలేందర్ మన్సూర్ యాదగిరి కార్తీక్ తదితరులున్నారు

## అతిథి అధ్యాపకుల కొరకై దరఖాస్తులు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అతిథి అధ్యాపకుల కొరకై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇంచార్జి ప్రిన్సిపల్ సునీత ప్రకటనలో తెలిపారు. నారాయణపేట కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల లో ఫిజిక్స్, మాథ్స్, ఇంగ్లీషు బోధించేందుకు బీఈడీ, సంబంధిత సబ్జెక్టులో పీజీ మరియు జిల్లా స్థానికత కలిగివున్న మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు డిసెంబర్ నుండి మార్చ్ వరకు అతిధి ఆధ్యాపకులుగా బోధించాల్సి ఉంటుందన్నారు. డిసెంబర్ 6 నుండి 9వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను కస్తూర్బా గాంధీ కళాశాల దరఖాస్తులు అందించాలని పూర్తి వివరాలకై సెల్ నెంబర్ 944 12800 32కు సంప్రదించాలని కోరారు.

## ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గోపాలపేట మెజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి బుధవారం రాత్రి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి టౌన్ అధ్యక్షులు శివన్న జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఆర్.టి.ఐచైర్మన్ కొంకి రమేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ గంటా వెంకట్ రెడ్డి వెంకటయ్య కొంకలి వెంకటేష్ బైండ్ల భాస్కర్ వంకాయలు మల్లేష్ గుంటి సురేందర్ తదితరులున్నారు.

## హెచ్‌ఎం లకు ఫిజియోథెరపీ పై అవగాహన



**గోపాలపేట మేజర్‌న్యూస్ :** గోపాలపేట ఏదుల మండలాల పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ ఎంఈఓ ప్రభాకర్ అధ్యక్షతన మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజియోథెరపీ పై ఇద్దరు ఫిజియోథెరపిస్టులతో అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెల్ ఫోన్లు టీవీలు ల్యాప్టాప్ లు వంటి ఎలక్ట్రానిక్స్ వస్తువులను అతిగా వాడటం వల్ల వచ్చే కంటి సమస్యలు మెడ నొప్పులు సయాటికా మైగ్రేన్ వంటి సమస్యలను ఫిజియోథెరపీ ద్వారా ఏ విధంగా పరిష్కారం చేసుకోవచ్చు వారు వివరించారు ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమాకాంత్ ఎమ్మార్పీఎస్ సిబ్బంది రెండు మండలాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## పాఠశాలలకు వెళ్లేందుకు బస్సులు నడపాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లేందుకు సమయానికి ఆర్టిసి బస్సులను సక్రమంగా నడపాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కుతూబు డిమాండ్ చేశారు. గురువారం అమరచింత మండల పరిధిలోని కొంకనివాని పల్లెలో విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు సక్రమంగా రాకపోవడంతో విద్యార్థులతో కుతూబు మాట్లాడారు. కొంకనివాని పల్లెలో విద్యార్థులు అమరచింత, ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లేందుకు ఉదయం 8 గంటల నుంచి బస్సుల కోసం ప్రతిరోజు పడిగాపులు కాస్తున్నారని ఆయన ఆందోళన చెందారు. నారాయణపేట, వనపర్తి డిపోల అధికారులు స్పందించి మరికల్ రూట్లలో బస్సులను వేసి విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లేందుకు బస్సులను నడపాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులచే పెద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా భూమిరెడ్డి శ్రీ కృష్ణ వర్ధన్ రెడ్డి ఎన్నిక



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందన భూమిరెడ్డి శ్రీకృష్ణ వర్ధన్ రెడ్డి ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎలక్షన్ లో పోటీ చేయగా ఫలితాలు బుధవారం వెలువడించడం జరిగింది. ఈ ఫలితలో భూమిరెడ్డి శ్రీ కృష్ణ వర్ధన్ రెడ్డి 6516 ఓట్లతో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయారు. కృష్ణ వర్ధన్ రెడ్డి గతంలో ఎన్ఎస్‌యుఐ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులుగా, ఎన్ఎస్‌యుఐ వనపర్తి జిల్లా అధ్యక్షులుగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. నన్ను నమ్మి నాపై నమ్మకం ఉంచినందుకు ఇంకా పార్టీ కోసం రాష్ట్రస్థాయిలో యువకులను చైతన్యవంతం చేసి అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నా రెడ్డికి, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచందకి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

**- ఎస్సీలు అధిక సంఖ్యలో పాల్గొనండి**

**- మాల మహానాడు నాయకులు మల్లె శ్రీనివాసులు**



**అలంపూర్ మేజర్‌న్యూస్:** నేడు నవభారత రాజ్యాంగ నిర్మాత దళిత పీడిత ఆశాజ్యోతి భారతదేశానికి దిక్సూచి అయినటువంటి భారత రాజ్యాంగాన్ని తన భుజస్కందాలపై బాధ్యతను వేసుకొని ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు రిజర్వేషన్లు చట్టసభలో కల్పించిన బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని విజయవంతం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా మల్లె శ్రీనివాస్ మాల మహానాడు అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 6 డిసెంబర్ 2024 నాడు నవభారత రాజ్యాంగ నిర్మాత దళిత పీడిత ఆశాజ్యోతి భారతదేశానికి దిక్సూచి అయినటువంటి భారత రాజ్యాంగాన్ని తన పూజ స్కందాలపై బాధ్యతను వే సుకొని ఎస్సీ మరియు ఎస్టీ బీసీ కులాలకు రిజర్వేషన్లు చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి పాలన సౌలభ్యాన్ని అందించినటువంటి ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి గద్వాల పట్టణంలోని స్థానిక డి.ఎస్.పి గారి కార్యాలయం ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం దగ్గర ఉదయము 9: 45 నిమిషాల నుండి కార్యక్రమం ఉంటుంది కాబట్టి గద్వాల తాలూకాలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మరియు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ అ తీసుకున్నటువంటి వాళ్ళు అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించవలసినదిగా కోరారు.

## ఘనంగా ప్రపంచ మట్టి దినోత్సవం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని నందిమల్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మట్టి దినోత్సవంను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అరవింద్ మాట్లాడుతూ ప్రపంచ మట్టి దినోత్సవ ఆవశ్యకతపై రైతులకు వివరించారు. రైతులు సాగు చేస్తున్న మట్టి భూమిలో సారవంతము అనేది పూర్తిగా నశించిపోతున్నదని, భూమికి జరుగుతున్నటువంటి నష్టాలు, కాలుష్యం వల్ల భూమిలోని పోషకాలు నశించిపోతున్నావని రైతులకు వివరించారు. రైతులందరూ భూసారమంను కాపాడుటకు భూసార పరీక్షలు చేయించుకోవడానికి రైతులందరూ ముందుకు రావాలని కోరారు. ప్రతి రైతు మట్టి షాంపిల్ను సంబంధిత అధికారులకు పంపించిన అనంతరం ఆ భూమి యొక్క ఫలితాల ఆధారంగా ఎరువులను ఎంత మోతాదులో వాడుకోవాలని విషయాలను తెలుసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మల్లేష్, హరిత, శివకుమార్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** తెలంగాన బీడీ కార్మిక సంఘం టి ఎఫ్ టి యు ఆద్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు %+% మధుసూదనరెడ్డి కి బీడీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని బీడీ కార్మిక సంఘం టి ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు పి ,యాదగిరి వినతి పత్రం అందజేశారు అనంతరం యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో బీడీ కార్మికుల బ్రతుకులు ఆధ్వాంగా మారాయి కనీస వేతన జీవో ఎంఎస్ నంబర్ 41 నీ 2011 లో వచ్చింది ఉమ్మడి ఆంధ్రపదేశ్ ముఖ్యమంత్రి కిరణ్ కు మార్ రెడ్డి వచ్చి జీవో నెంబర్ 80 నీ తెచ్చి అబయన్స్ లొ పెట్టారు అప్పటి నుండి ఇప్పటివరూ బీడీ కార్మికుల కు కనీస వేతన జీవో లేదు కాబట్టి యజమానులు బీడీ కార్మికుల కు సరియైన వేతనం ఇవ్వడము లేదనీ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన చట్టం అమలు చేయాలి బీడీ కార్మికులకు రోగాలు వస్తె చూఇన్చుకోవడానికి ఆసుపత్రి లేదు బీడీ కార్మికలకు ప్రత్యేకమైన 100 పడకల ఆసుపత్రిని చిన్నచింతకుంట మండల కేంద్రము లో నిర్మించాలి అర్హులైన బిడి కార్మికులకు జీవన భృతి 4016 లు ఇవ్వాలి ఇల్లు నిర్మించుకొనుటకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి పీఎఫ్ లో టెక్నికల్ సమస్యలనూ పరిష్కారం చేయాలీ గ్రాటివిటి అమలు చేయాలనీ ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు కార్యక్రమము లో బీడీ కార్మికులు ప్రేమయ్య డేవిడ్ పాల్గొన్నారు.

## నేడు మహా బైక్ ర్యాలీ

**నారాయణపేట మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ చార్షీట్ 66 అబద్ధాలు ఆరు మోసాలపై రాష్ట్ర బిజెపి వేసిన చార్ సీట్ యొక్క ప్రచార నిమిత్తం నేడు నారాయణపేట నియోజకవర్గం కేంద్రంలో మూడు గంటలకు బిజెపి ఆధ్వర్యంలో మహా బైక్ ర్యాలీ ప్రారంభమై మధ్యాహ్నము రెండు గంటలకు బిజెపి బిజెవైఎం కార్యకర్తలు తమ తమ వాహనాలపై బయలుదేరి జిల్లా కేంద్రానికి విచ్చేసి మూడు గంటల నుండి ప్రారంభమయ్యే మహా బైక్ ర్యాలీని జయప్రదం చేయాల్సిందిగా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏడవ తేదీ నాటికి ప్రకటించిన ఈ మహా బైక్ ర్యాలీలు బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పర్యటన సందర్భంగా ఒకరోజు ముందుకు మార్పు చేయబడినట్లు రఘువీర్ యాదవ్ బీజేపీ జిల్లా అధికార పేర్కొన్నారు.

## సంపత్ కుమార్ ఆశీస్సులతో ఈ స్థాయికి ఎదిగా

**- తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముసగంటి ప్రభాకర్**



**అలంపూర్ మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ ఏఐసిసి సెక్రెటరీ సంపత్ కుమార్ ఆశీస్సులతో ఈ స్థాయికి ఎదిగానని అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన కేశవరం ముసగంటి ప్రభాకర్ అన్నారు. గురువారం రోజు ఐజ మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్షావల్లి ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు ఈ సందర్భంగా తాలూకా కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ, అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కేశవరం ముసగంటి ప్రభాకర్ నా ఈ ఎదుగుదలకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఛత్తీస్గడ్ ఇన్చార్జి సంపత్ సార్ సహకారం ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాను అని అన్నారు. ఆయన నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను ఐజ మండల పరిధిలోని కేశవరం గ్రామానికి చెందిన ముసగంటి ప్రభాకర్ అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎంపిక కావడం జరిగిందన్నారు గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ దేశ మొత్తంగా ఆన్లైన్ ఓటింగ్ నిర్వహిస్తోంది ఇందులో ప్రభాకర్ సైతం యూత్ అధ్యక్షుని పోటీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రభాకర్కు 3564 ఓట్లు రావడం జరిగింది. దీనితో ప్రభాకర్ ను అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నియామకం చేయడం జరిగింది. ఈ ఫలితాలు బుధవారం సాయంత్రం రావడం జరిగింది. ముసగంటి కేశవరం ప్రభాకర్ అన్న దేవరాజ్ గత 10 సంవత్సరాల క్రితం కేశవరం సర్పంచ్ గా కొనసాగారు అన్న అడుగు జాడల్లోనే కొనసాగాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు సామాజిక సేవ చేయాలన్న లక్ష్యంతో అధ్యక్షుని పోటీలో పాల్గొని విజయం సాధించారు. అప్పటికే తాలూకా పరంగా ప్రజల సమస్యను పరిష్కరించడంలోనూ వాళ్లకి కావాల్సిన వసతులు ఏర్పాటు చేయడంలోనూ ముందుండడంతో విజయం సులభతరం అయింది. ప్రజలకు సమాజానికి సేవ చేయాలన్న లక్ష్యంతోనే తాను రాజకీయాలలోకి రావడం జరిగిందన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించడంలో ముందుంటానని ప్రజా సేవే పరమావధిగా పనిచేస్తానని తన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రభాకర్ అనడం జరిగింది. నాకు పూర్తిస్థాయి సహకారం అందించి నాకు వెన్నంటూ ఉన్న సంపత్ సార్ గారికి ధన్యవాదములు. అందుకు ఆయనకు రుణపడి ఉంటాను. ఆయన నాపై పెట్టిన నమ్మకాన్ని పూస్తాయిలో నిలబెట్టుకుంటూ పనిచేస్తాను. ఆయన కు విశ్వాసపాత్రుడనై పనిచేస్తాను. ప్రభాకర్ విజయాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు. బుధవారం సాయంత్రం పెద్ద ఎత్తున సంబరాలు చేసుకోవడం జరిగింది. కేకులు కట్ చేసుకుని ఒకరికి ఒకరు తినిపించుకుని విజయ ఫలితాలను పంచుకున్నారు.

## పలు సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎంపీపీ విజయ్ కుమార్



**ధరూర్ మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యంలో గట్టు మండలంలో పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ బి. యం.సంతోష్ని కలిసి వినతి వినతి పత్రాలు ఇస్తూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రధానంగా త్రాగునీటి సమస్య అయినా బలిగేరా ఓ హెచ్ బిఆర్ నుండి సరఫరా కావలసిన తాగునీరు ఈ గ్రామాలకు మల్లంపల్లి కొత్తపల్లి చాగదోన మిట్టదొడ్డి ముచ్చోనిపల్లి తుమ్మలపల్లి అంతం పల్లి చిన్నోనిపల్లి ఆర్ అండ్ ఆర్ సెంటర్ ఐజ మండలంలోని ఈడుగోనిపల్లి సంకాపురం చమన్ ఖాన్ దొడ్డి ఇందువాసి బోయిలగూడెం లింగాపురం గ్రామాలకు సరిపడా తాగునీరు సరఫరా కావడం లేదని చిన్నోనిపల్లి ఆర్అండ్ఆర్ సెంటర్‌కు అసలు వాటరే ఎక్కడం లేదని ఈ సమస్యను పలుమార్లు తాగునీటి సరఫరా అధికారుల దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తాగునీటి కొరత తీరుస్తామని చెప్పడమే తప్ప తీరలేదన్నారు కావున మీరు వెంటనే తాగునీటి అధికారులు ఆదేశించి పూర్తిస్థాయిలో త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా సంబంధించి అధికారులకు ఆదేశాలు ఇవ్వగలరని కోరడమైనది. చిన్నోనిపల్లి ఆర్ అండ్ ఆర్ సమస్యలు చిన్నోనిపల్లి ఆర్ అండ్ ఆర్ సెంటర్లో పలు సమస్యలు అలాగే పెండింగ్ పెండింగ్లో ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించే విధంగా ముఖ్యంగా కొత్త సెంటర్లో ప్రభుత్వ పాఠశాల లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ విద్యార్థులు పక్క గ్రామానికి రోజు నడుచుకుంటూ ఆటోలో వెళ్లి రావడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు కావున వెంటనే ఆ మీరు ఇచ్చిన మాట ప్రకారం మధ్యలో నిలిచిపోయిన పాఠశాల భవన నిర్మాణ పనులను తొందరగా ప్రారంభించి పూర్తి చేయించే విధంగా కాంట్రాక్టర్కు ఆదేశాలు ఇచ్చి పని పూర్తి చేయించగలరని కోరమైనది. అదేవిధంగా విద్యుత్ సమస్యకు గ్రామానికి సరిపడా ట్రాన్స్ఫార్మర్స్ లేక ఆనాఫ్ సిస్టం ఏర్పాటు చేయడము కొన్ని లైన్లకు వైరు గుంజడము వంటి సమస్యలు మిగిలి ఉన్నాయని వాటికి సంబంధించిన విద్యుత్ ఎస్టిమేషన్ మీ దగ్గర మంజూరు కోసం ఫైలు పెండింగ్‌లో ఉన్నది దానిని చూసి త్వరగా శాంక్షన్ మంజూరీ చేసి పనులు పూర్తి చేయించగలరని కోరడమైనది. అదేవిధంగా గ్రామానికి కొత్తగా రెండు రోడ్లు మంజూరి అయి ఉన్నాయి.ఆర్అండ్ఆర్ సెంటర్ నుండి రెండు గుట్టల మధ్యన వరకు బీటీ రోడ్లు అనుసంధానం చేస్తూ సిసి రోడ్డు మంజూరి అయి ఉన్నది. ఆర్అండ్ఆర్ సెంటర్ నుండి భుంపురం ఐజ మండలం వరకు బీటీ రోడ్డు మంజూర అయి ఉన్నది ఈ రెండు రోడ్లను కూడా టెండర్లు దశలో ఉన్నాయి టెండర్లు పిలిచి రోడ్డు పనులను ప్రారంభించగలరని కోరునైనది. అదేవిధంగా గ్రామానికి గ్రామపంచాయతీ బిల్డింగ్ కూడా మంజూరే అయి ఉన్నది దానిని మరల రీటెండర్ పిలిచి పని ప్రారంభించగలరని కోరనైనది కావున పై సమస్యలన్నీ కూడా వెంటనే పరిష్కరించగలరని కోరనైనది.

## ఎమ్మెల్సీ చొరవతో మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ విడుదల

**- కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ కార్మికులు**

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు**



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉన్న మున్సిపాలిటీలో పనిచేస్తున్న 120 మంది సిబ్బందికి గత మూడు సంవత్సరాల క్రితం అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచడం జరిగింది. ఆ వేతనాలు పెంచిన సందర్భంగా వారికి రావలసిన ఏరియర్స్ చెల్లించకుండా అధికారులు డబ్బులు లేవనే సాకుతో బడ్జెట్ లేదని సాకుతో కార్మికులను తీవ్రమైన ఇబ్బందులు గురిచేస్తూ వారికి ఏరియర్స్ చెల్లించకుండా ఇబ్బంది గురి చేశారని ఆయన అన్నారు. ఈ ఏరియర్స్ కోసం గతంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని ఎన్నోసార్లు కలిసాము గతంలో పనిచేసిన కమిషనర్లను కలిసిన అప్పుడు ఇస్తాం ఇప్పుడు ఇస్తామని కాలం గడపారు కానీ కార్మికులకు రావాల్సిన డబ్బులు మాత్రం రాలేదని ఆయన అన్నారు. ఈ ఏరియర్స్ కోసం ఎన్నో దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించలేదని గత నవంబర్ నెలలో ఏరియర్స్ చెల్లించాలని నిరవధిక సమ్మెకు పూనుకుంటే ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి నాకు కొంచెం టైం ఇవ్వండి అని అడుగగా మున్సిపల్ కార్మికుల సమ్మెను వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ఆ పోరాట ఫలితంగా ఎమ్మెల్సీ చొరవతో కార్మికులకు రావాల్సిన 35 లక్షల ఏరియర్స్ కార్మికులకు అందాయని ఈ నిధుల కోసం ఎంతో ప్రయత్నం చేసిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కి ఈరోజు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కార్మికుల ఘనంగా సన్మానించడం జరిగిందని భవిష్యత్తులో మీరు మరింత కష్టపడి పని చేస్తే మీకు రావాల్సిన డబ్బులు తప్పకుండా చెల్లించే విధంగా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకత్వం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి గారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శేఖర్ కోశాధికారి సంధ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై చర్చకు సిద్ధమా కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడేందుకు అర్హత ఉందా

**- ఎమ్మెల్యే ఎలక్షన్‌లో టిఆర్ఎస్‌కు సపోర్ట్ చేసి ఎంపీ ఎలక్షన్లో బిజెపి సపోర్ట్ చేసి కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్**



**ధరూర్ మేజర్ న్యూస్ :** గద్వాలలోని బిజెపి నాయకులు ఎమ్మెల్యే ఎలక్షన్లలో టిఆర్ఎస్ కు సపోర్ట్ చేసి,ఎంపీ ఎలక్షన్లో బీజేపీ కి సపోర్ట్ చేసినటువంటి మీరా కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడేదని.. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ మాట్లాడారు మీకు విలువలు ఉన్నాయా విలువలు ఉంటే ఇలాంటి ఆరోపణలు చేయరని మీకు కేవలం ఒక్క ఓసి నిలబడితే సపోర్ట్ చేయాలి అనుకుంటున్నారు.బీసీ నిలబడితే అనగదొక్కాలి అనుకుంటున్నారు.ఇదే కదా మీ సిద్ధాంతం.ఇది కేవలం గద్వాల లో ఉన్న నాయకులకు మాత్రమే. వర్తిస్తుంది. దీనిపై చర్చకు సిద్ధమా మీలాంటి విలువలు లేని వారికా, మేము సమాధానం చెప్పేది. మీకు దమ్ముంటే కేంద్రంలోని పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వంలో రాష్ట్రంలోని 10 నెలల కాలంలో జరిగినటువంటి అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ లక్ష్మణ్ సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి,భాస్కర్ యాదవ్, జయకృష్ణ, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## జీవుల మనుగడలో నేల పాత్ర ఎంతో కీలకం



**కోస్గిమేజర్ న్యూస్:** జీవుల మనుగడలో నేల పాత్ర ఎంతో కీలకమని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వార్ల మల్లేశం అన్నారు. గురువారం ప్రపంచ నేల సంరక్షణ దినోత్సవం సందర్భంగా మండలంలోని మీర్జాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేల కాలుష్య నివారణ- సంరక్షణ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళినితో పాటు పశుపక్షాదుల జీవనానికి అవసరమైన ఆహారం, ఆవాసం నేల ద్వారానే లభిస్తుందన్నారు. సహజ వనరుగా పిలువబడే నేల లేకుంటే జీవనమే లేదని అన్నారు. సారవంతమైన నేలలు కరువైపోతున్నాయని ఆరోగ్యకర ఆహారం కోసం ఆరోగ్యకరనేలలు అవసరం అనే విషయం అందరూ గుర్తించాలని అన్నారు. రసాయన పురుగు మందులు ఎరువులు వాడటం వల్ల నేల సహజత్వం కోల్పోయి నిస్సారంగా మారుతుందన్నారు. అవసరంకు మించి దుక్కి చేయడం, ఆశాస్త్రియా నీటి యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల కూడా నేల కోతకు గురై సారవంతమైన నేలపై భాగంలోని హ్యూమస్ పొర కొట్టుకుపోయి నేలలు సారవంతత కోల్పోతాయని అన్నారు. పచ్చి రొట్టె, పశు గ్రాసం పెంపకం వంటి విధానాలు పాటించడం వల్ల నేల సారవంతం కోల్పో కుండా కోతకు గురి కాకుండా కాపాడుకోవచ్చునని అన్నారు. ప్రకృతి అందించిన ఒక అద్భుత వనరుగా నేలను గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులకు నేల సంరక్షణ పద్ధతులపై డిజిటల్ టీవీ ద్వారా వివరించారు. భూసార పరీక్షలు ఆవశ్యకత నేల భౌతిక రసాయనిక జీవ సంబంధిత ధర్మాలు, నేల సారవంతత, నేల కాలుష్య కారకాలు, నేలలను రకాలు సంరక్షణ పై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించారు. విద్యార్థులు పలు రకాల ప్రయోగాల ద్వారా ప్రత్యేక సహవాన పొందారు. జీవజాతికి 95% ఆహారం 99 శాతం నీరు నేల ద్వారా లభిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు గేదే మృతి



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మండలం భునీడు గ్రామం లో గురువారము అకాల వర్షా%శీ% ఉరుముల, మెరుపుల తో పడడంతో ఆనెం వెంకటయ్య అనే రైతు గేదె పిడుగు పాటుకు మృతి చెందింది, రైతు మాట్లడుతూ గేదె ధర 80000/- రూపాలకు కోస్గి సంత లో నెల రోజుల క్రితం కొన్నట్లు తెలిపాడు.

## టిప్పర్లు జెసిపి ఒనర్ల పై కేసు నమోదు

### : ఎస్ఐ వెంకటేశ్వర్లు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్ పరిధిలో సింగారం గ్రామ శివారు నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న ఎర్ర మట్టితో నిండి ఉన్న ఒక టిప్పర్ను, 06 కాలి టిప్పర్లను ఒక జెసిపిని ఆర్ ఐ ప్రతాప్ రెడ్డి సింగారం శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అట్టి టిప్పర్ల నెంబర్లు. టీజీ38టి0693, టీజీ38టీ0360, టీఎస్ యుసి9658, టీఎస్ 06 యుడి 9658, టీఎస్06 యుడి 0249, కే ఏ33ఏ 4685, కేఏ 52 బి 2899, కేఏ 52బి 2882 టిప్పర్ల ఓనర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## అతిథి అధ్యాపకుల కొరకై దరఖాస్తులు స్వీకరణ : స్పెషల్ ఆఫీసర్ శిరీష



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అతిథి అధ్యాపకుల కొరకై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో పిజిసిఆర్టి కామర్స్ పిజిసిఆర్టి ఇంగ్లీష్ పిజిసిఆర్టి నర్సింగ్ బోధించేందుకు బీఈడీ సంబంధిత సబ్జెక్టుల్లో పిజి మరియు జిల్లా స్థానికత కలిగి ఉన్న మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు డిసెంబర్ నుండి మార్చి వరకు అతిథి అధ్యాపకులుగా బోధించాల్సి ఉంటుంది, డిసెంబర్ 6 నుండి 9వ తేదీ వరకు గడవు ఉన్నట్లు తెలియజేశారు. అభ్యర్థులు దరఖాస్తులను కస్తూర్బా గాంధీ కళాశాల నర్వ నందు అందించాలని పూర్తి వివరాలపై సెల్ నెంబర్ 8500464450 కు సంప్రదించాలని కోరారు.

# విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

### - నూతన సాంకేతిక వ్యవస్థ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### - వార్షిక తనిఖీల్లో భాగంగా మాగనూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్





**మాగనూరు మేజర్ న్యూస్ :** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా మాగనూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి ఇచ్చిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ నిర్వహించారు. వారికి ఇచ్చిన కిట్ ఆర్టికల్స్ అన్ని నీట్ గా క్రమ పద్ధతిలో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ విధానాన్ని స్థానాన్ని పాటిస్తూ ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ చంద్ర శేఖర్, ఎస్సై అశోక్ బాబు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల గ్రామ స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం

### - బిజెపి నాయకులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని చిట్యాల గ్రామంలో మూడు పోలింగ్ బూత్ కమిటీలను జిల్లా అధికార ప్రతినిధి మండల ఇంచార్జీ పెద్దిరాజు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ రాజ్యాంగ నియమావళి ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నూతనంగా పోలింగ్ బూత్ కమిటీల ఎన్నికలలో భాగంగా ఈరోజు చిట్యాల గ్రామంలో 90 అధ్యక్షులు-కె.ప్రదీప్ కుమార్ ప్రధాన కార్యదర్శి-గుట్టకాడి ఆంజనేయులు, 91 అధ్యక్షులు-సెంబుల రమేష్ ప్రధాన కార్యదర్శి-వాకిటి అనిల్ 92 అధ్యక్షులు-జంగిడి యాదగిరి ప్రధాన కార్యదర్శి-పెద్దముక్కుల వెంకటేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పేర్కొంటూ ఆరు మోసాలు 66 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో మాత్రం పూర్తిగా వైఫల్యం చెందిందని 100 రోజుల్లో హామీలను అమలు చేస్తానన్న రేవంత్ రెడ్డి 365 రోజులైనా మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం మినహా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని తీవ్రంగా దుయ్యబట్టారు. చిట్యాల గ్రామంలో గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మద్దతుగా నిలబడిన 747 మంది ఓటర్ల లో 650 మందిని బిజెపి పార్టీలో ప్రాథమిక సభ్యులుగా చేర్పించడం జరిగిందని ఇంత పెద్ద మొత్తంలో బిజెపి సభ్యత్వంతో రాబోయే స్థానిక ఎన్నికలు సర్పంచ్ మరియు ఎంపీటీసీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కాషాయ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండలం ఇన్చార్జి పెద్దిరాజు మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు ఉపాధ్యక్షులు కాటమోని శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకుడు జంగిడి బాల్రాజ్ వెంకట్ సాగర్ పోతు భరత్ దుస నరసింహ వెంకటేష్ మన్నెం రాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### - రాబోయే ఏడాది మార్చి 24 గు నాటికి దేశం నుండి క్షయ వ్యాధిని పారద్రోలాలి..

### - వైద్యాధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో క్షయ వ్యాధిని నివారించేందుకు చేపడుతున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. 2025 మార్చి, 24 నాటికి క్షయ వ్యాధిని దేశం నుండి పారద్రోలడనికి భారత ఆరోగ్య శాఖ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను వనపర్తి జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు గురువారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గురువారం హైదారాబాద్ నుండి వచ్చిన రాష్ట్రస్థాయి నిపుణులు జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు, మెడికల్ సూపర్వైజర్లకు 100 రోజుల్లో క్షయ వ్యాధి గ్రస్తులను ఏవిధంగా గుర్తించాలి, వైద్య పరీక్షలు, వైద్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి పరీక్షలు లక్ష్యం మేరకు చేయనందువల్ల భారత వైద్య ఆరోగ్య శాఖ వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాగా గుర్తించిందన్నారు. 2025 మార్చి, 24 వరకు దేశంలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా పారద్రోలడనికి వంద రోజుల. కార్యాచరణ చేపట్టిందన్నారు. డిసెంబర్ 7 నుండి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న ప్రతి ఒక క్షయ వ్యాధిగ్రస్తులకు గుర్తించి వైద్యం చేయాల్సి ఉంటుందన్నారు. ఆశా, ఏ ఎన్.యం లు ఇంటింటికి తిరిగి కుటుంబంలో ఎవరికైనా 2 వారాలకు పైగా తెమడతో కూడిన దగ్గు రావడం, జ్వరం, నీరసం, అకస్మాత్తుగా బరువు తగ్గడం, పొగ త్రాగే వారిని, తరచూ మద్యపానం చేసేవారిని గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ వైద్య పరీక్షల కొరకు జిల్లాలో ఒక మొబైల్ ఎక్సరే మిషన్ కొనుగోలు చేసి ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే వైద్యం ప్రారంభించాలని సూచించారు. వనపర్తి జిల్లాలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు వైద్య సిబ్బంది గట్టిగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎ శ్రీనివాస్, ఉప వైద్య అధికారి డా .బి. శ్రీనివాస్, క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, డబ్ల్యూ.హెచ్.ఓ స్టేట్ కన్సల్టెంట్ డా. మహేష్, డా. భాను కిరణ్, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

### - ఎమ్మెల్యేకి వినతిపత్రం సమర్పించిన ఆటో యూనియన్ నాయకులు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని గురువారం నాడు మహబూబ్ నగర్ జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సమస్య లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.రాములు యాదవ్, పట్టణ అధ్యక్షులు షేక్ బాబుమియా, ఆశ్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో 16 వ వార్డులో రూకియాబి మృతి చెందగా మృతురాలి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో 16 వ వార్డుకు చెందిన రుకీయాబి ఈరోజు మరణించడం జరిగింది స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆవుల రమేష్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది పాల్గొన్న నాయకులు మైనార్టీ నాయకులు కాజమైనది మన్సూర్ ఆలీ సాజిత్ జాకీర్ అందరూ కలిసి మరణించిన రుకియాబి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

## తేమశాతం వచ్చిన వెంటనే వరి ధాన్యాన్ని తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలి

### - కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్దేశించిన తేమశాతం వచ్చిన వెంటనే రైతుల నుంచి వరి ధాన్యాన్ని తూకం వేసి, ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.గురువారం శ్రీరంగాపురం మండల కేంద్రంలో పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అవసరమైన టార్పాలిన్ కవర్లు పిపిసిల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురుకుల బాట

### - హాస్టల్‌లో విద్యార్థులు చాలా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు
### - విద్యార్థుల సమస్యలను తెలుసుకునేందుకు లోపలికి వెళ్లకుండా గేటు తాళం వేసిన గురుకుల సిబ్బంది
### - గురుకుల పాఠశాలను బిఆర్ఎస్వీ జిల్లా టీంతో కలిసి సందర్శించిన
### - జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్లబీడు గ్రామం దగ్గర ఉన్న కే.టి.దొడ్డి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల స్కూల్ అండ్ కాలేజ్ ను స్థానిక బిఆర్ఎస్వి జిల్లా టీంతో కలిసి పరిశీలిం చారు ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు లోపలికి వెళ్ళనీయకుండా గురుకుల సిబ్బంది గేటుకు తాళాలు వేశారు.గెట్ బయట నుంచి విద్యార్థులను కలిసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారు అని వారు అన్నారు. గురుకుల పాఠశాలలోకి పోకుండా గేటుకు తాళాలు వేయడం దుర్మార్గమని వారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల లో ఇన్ని జరుగుతున్న ముఖ్యమంత్రి స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇంకా ఎన్ని రోజులు మా పిల్లల బతుకులతో ఆడుకుంటారని వారి ప్రశ్నించారు మీకు విద్య వ్యవస్థ పైన చిత్తశుద్ధి ఉంటే మౌలిక సదుపాయాలు కల్పించాలి అని డిమాండ్ చేశారు వెంటనే ముఖ్యమంత్రి ఆలోచించి విద్యాశాఖ మంత్రిని నియమించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్వి అధ్యక్షులు కురువ పల్లయ్య, నియోజకవర్గ బిఆర్ఎస్వి అధ్యక్షుడు ఎండి.మాజ్, తిరుమలేష్, గోవర్ధన్, పరమేష్ కామేష్, రాముడు, మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలి : డాక్టర్ పిడమర్తి రవి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలని వాటిని ఏబిసిడిలు పంచాలని లిఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు.గురువారం మాదిగల అసెంబ్లీ నియోజకవర్గాల సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రానికి వచ్చిన పిడమర్తి రవి మాట్లాడుతూ ,పంజాబ్ రాష్ట్రంలో ఆ ప్రభుత్వం 20 శాతానికి ఎస్సీ రిజర్వేషన్లు పెంచిందని, కర్ణాటక ప్రభుత్వం 17% రిజర్వేషన్ పెంచాలని రిజర్వేషన్ పెంచితే చలానా రాష్ట్రంలో ఉన్న మాల మాదిగల మధ్య విభేదాలు తగ్గుతాయని తద్వారా మాదిగల మాల దామాషా ప్రకారం రిజర్వేషన్లు వస్తాయని. భారతదేశంలోని వ్యతిరేకమైన బిజెపి మనువాద ప్రభుత్వం ఈ వి డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లలో రెండు శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు 10% రిజర్వేషన్ కల్పించడం సాధ్యమైనప్పుడు జనాభాలో అత్యధికంగా ఉన్న దళితుల జనాభా దామాషాకు అనుగుణంగా భారతదేశ వ్యాప్తంగా 20 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించిన ప్రకటనకు అనుగుణంగా మాదిగలకు 14 శాతం గురించి రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు జనాభాకు అనుకూలంగా రిజర్వేషన్ ఫలాలు అందుతాయని అన్నారు. మంత్రివర్గ విస్తరణతో వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం అంతమవుతుందని అది కేవలం కొందరు మంత్రి పదవి కోసం చేస్తున్న కృత్రిమ ఉద్యమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు బుర్ర సురేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయకండి రాందాస్ సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ, సాయిబాబా, గడ్డమీది గోపాలకృష్ణ, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్,మెట్టే యాదన్న, కొత్తపల్లి కృష్ణ, పాతూరి రమేష్, గురిట దినేష్, రామలింగం, కాలే నరేందర్, శాంతయ్య, యాంకి రమేష్, అరుణ్ ,వెంకట రాములు తదితర మాదిగ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా గ్రామ,మండల,జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న సి.ఎం. కప్ పోటీలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.గురువారం సి.ఎం. కప్ పోటీల నిర్వహణ సన్నద్ధత పై మహబూబ్ నగర్ పట్టణం లో ఇండోర్ స్టేడియం లో జిల్లా అధికారులు, ఎం.ఈ.ఓ లు, వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడా సంఘాలతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయి క్రీడా కాదులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న సి.ఎం. కప్ పోటీ లలో జిల్లా క్రీడాకారులు పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి జిల్లాకు మెడల్స్ తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 7 నుండి 2025 జనవరి 2 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి వరకు సీఎం కప్ క్రీడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో భాగంగా ఈనెల 7, 8 తేదీలలో గ్రామాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 10 నుండి 12 వరకు మండల స్థాయిలో, ఈ నెల 16 నుండి 21 వరకు జిల్లా స్థాయి లో, ఈ నెల 27 నుండి 2025 జనవరి 2 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందుకు గాను గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్థాయి కమిటీ లో పంచాయతీ కార్యదర్శి చైర్మన్ గా, హెడ్మాస్టర్ మెంబర్ కన్వీనర్ గా,,పి.ఇ.టి./పి.డి, సీనియర్ ఆటగాడు,వి.ఆర్. ఓ/వి. ఎ. కమిటీలో సభ్యులుగా ఉంటారని,మండల స్థాయి కమిటీ లో ప్రత్యేక అధికారి అధ్యక్షతన, ఎంపీడీవో కన్వీనర్‌గా, తహసిల్దార్, ఎంఈఓ/గెజిటెడ్ హెచ్.ఎం.,సబ్ ఇన్స్పెక్టర్, స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి ,సీనియర్ ఆటగాడు సభ్యులుగా ఉంటారని చెప్పారు పట్టణ స్థాయిలో మున్సిపల్ చైర్మన్ చైర్మన్‌గా, మున్సిపల్ కమిషనర్ కన్వీనర్‌గా, తహసిల్దార్, ఎంఈఓ/గెజిటెడ్ హెచ్.ఎం.,సబ్ ఇన్స్పెక్టర్, స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి, సీనియర్ ఆటగాడు సభ్యులుగా ఉంటారని చెప్పారు. జిల్లా స్థాయి కమిటి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, ఎస్పీ వైస్ చైర్మన్‌గా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కోవైస్ చైర్మన్ గా ఉంటారని, స్పెషల్ ఆఫీసర్, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, డిఈఓ, జిఎం ఇండస్ట్రీస్, మున్సిపల్ కమిషనర్, ఎస్.జి.ఎఫ్ డిస్టిక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో అథ్లెటిక్స్,ఫుట్ బాల్, వాలీ బాల్,కబడ్డీ, ఖోఖో, యోగాలో, జిల్లా స్థాయిలో అథ్లెటిక్స్, బ్యాడ్ మింటన్, బాక్సింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, చెస్, బేస్ బాల్,నెట్ బాల్, కిక్ బాక్సింగ్, సైక్లింగ్, ఉషు, జూడో, బిలియర్డ్స్, స్నూకర్‌లలో పోటీలను నిర్వహించనున్నట్లు, తెలిపారు.గ్రామ స్థాయిలో విజేతలు,మండల స్థాయి కి, ,మండల స్థాయి విజేతలు,జిల్లా స్థాయి కి,జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయి పోటీ లలో పాల్గొంటారని తెలిపారు. క్రీడల నిర్వహణ కు వ్యాయామ ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని అన్నారు. గ్రామ,మండల కమిటీ లు ఏర్పాటు చేయాలని,రేపు పోటీల నిర్వహణ పై సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహణ కు ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని జిల్లా క్రీడలు,యువజన అధికారిని ఆదేశించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు అందరు కూడా సీఎం కప్ కి సంబందించిన ఆన్ లైన్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి.రాములు, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్,మహబూబ్ నగర్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా క్రీడలు యువజన అధికారి ఎస్ శ్రీనివాస్,జిల్లా పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్,డి.పి. ఓ పార్ధసారధి, ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.పి.వెంకటేష్, అసోసియేషన్ల కార్యవర్గ సభ్యులు బాల్ రాజ్,రాజవర్ధన్, జగన్ మోహన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్

**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలానికి చెందిన నలుగురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో మధుసూదన్ గౌడ్ సస్పెండ్ చేసినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022 మే నెల నుంచి 2024 జులై వరకు గ్రామపంచాయతీ సంబంధించిన నిధుల దుర్వినియోగం కారణంగా వారిని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

## జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా - ఎమ్మెల్యే జి, మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు గురువారం ధమగ్నాపూర్ గ్రామంలోని తన స్వగృహంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అవసరాల నిమిత్తం కంప్యూటర్ ను అందించాలని కళాశాల అధ్యాపకులు ఎమ్మెల్యే ని కోరగా ఆయన స్పందించి, తన సొంత నిధులతో కంప్యూటర్ మరియు ప్రింటర్, స్కానర్ తదితర కంప్యూటర్ కు సంబంధించిన సామాగ్రిని స్థానిక నాయకుల సమక్షంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్న రాణి కి అందజేశారు.జూనియర్ కళాశాలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యతను కళాశాల అధ్యాపకులు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, మాజీ కోఆప్షన్ మహమూద్, నాయకులు గూడూరు శేఖర్, గంజి బాలరాజు,ప్రతాప్, శేఖర్, భరత్ రెడ్డి, పిలోగ్, హరీష్,శివ, తదితరులు ఉన్నారు.

## కోటగుట్టను పరిశీలించిన అధికారులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికల్ గ్రామంలో ఉన్న కోటగుట్టను తహసిల్దార్ ఇబ్రహీం, సీఐ నాగార్జున,ఎస్సై మాధవరెడ్డి, మైనింగ్ ఆర్ ఐ నాగచైతన్య లు గురువారం పరిశీలించారు. గుట్టపై అక్రమంగా రాళ్లను పగులగొట్టి కడీలు తీసీ విక్రయిస్తున్న దానిపై విచారణ చేపట్టారు. అక్కడ ఉపయోగిస్తున్న సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని తహసిల్దార్ ఇబ్రహీం తెలిపారు, అక్రమ మైనింగ్ కు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ పేర్కొన్నారు, అనుమతులు లేకుండా మైనింగ్ పనులు చేపడితే చర్యలు తప్పవని తహసిల్దార్ ఇబ్రహీం హెచ్చరించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అతిథి అధ్యాపకుల కొరకై దరఖాస్తుల స్వీకరణ

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అతిథి అధ్యాపకుల కొరకై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ విజయ ఒక ప్రకటనలో తెలిపారు. దామరగిద్ద కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల లో నర్సింగ్ బోధించేందుకు బీ ఎస్సీ నర్సింగ్ సంబంధిత సబ్జెక్టులో పీజీ మరియు జిల్లా స్థానికత కలిగివున్న మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు డిసెంబర్ నుండి మార్చ్ వరకు అతిథి ఆధ్యాపకులుగా బోధించాల్సి ఉంటుందన్నారు. డిసెంబర్ 6 నుండి 9వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను దామరగిద్ద లోని కస్తూర్బా గాంధీ కళాశాలలో దరఖాస్తులు అందించాలని ఆమె కోరారు.

# రాబోయే రోజుల్లో ఆర్టీసీకి స్వర్ణయుగం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రాబోయే రోజుల్లో ఆర్టీసీ కి స్వర్ణయుగం రాబోతుందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో గురువారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవవాలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మా యొక్క హామీల్లో ఒకటి అయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగింది అని ఆయన చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సంస్థను , గత బిఆర్ఎస్ ప్రభుత్వ అమ్మివేయాలని చూసిందని, కానీ ప్రజా ప్రభుత్వం మాత్రం ఆర్టీసీ ని బ్రతికించుకోవాలని తాపత్రయం పడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఒక మంచి ఆలోచన ఉంటే ఎంత మార్పు వస్తుందో నేటి ఆర్టీసీ వ్యవస్థ ను చూస్తే సరిపోతుంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ రోజు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కేవలం మన మహబూబ్ నగర్ డిపో ద్వారా నే 1 కోటి 30 లక్షల మహిళా టికెట్ల ఇవ్వడం చాలా గొప్ప విషయం అని, రాష్ట్ర వ్యాప్తంగా 6000 కోట్ల రూపాయలు మహిళలకు ప్రయాణం ద్వారా ఆదా జరిగింది అని ఆయన చెప్పారు. ఇంకా మెరుగైన వసతులు ప్రయాణ ప్రాంగణంలో కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. మీరు ప్రయాణికులకు చేసే సేవలు ద్వారా ప్రయాణికుల ఆశీస్సులు మీకు తప్పకుండా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. మహిళలకు చిన్నపిల్లలకు , ఫీడింగ్ మదర్స్ కి ఒక చిన్న రూమ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి ఆర్టీసీకి మంచి పేరు తీసుకువద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు చేసిన మహిళా కండెక్టర్లు యాదమ్మ, అపర్ణ లను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన బస్టాండ్ పరిసరాలను పరిశీలించారు, ప్రయాణికుల తో ఆర్టీసీ సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఆర్ఎం సంతోష్ కుమార్, డిఆర్ఎంఓ సాయిధర్మతేజ్ , డిఆర్ఎంఎం శ్యామల డియం సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# బోధనాభ్యసన సామాగ్రిని ఉపయోగించి పాఠ్యాంశాలను బోధించాలి

### - డిఇఓ ఏ. రమేష్ కుమార్ - విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి





**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రతి ఉపాధ్యాయుడు విద్యాసంవత్సరంలో విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, దానికి ఉపకరించే బోధనాంశాలు, బోధన పద్ధతులు, వాటికి పట్టే సమయం, కావాల్సిన బోధనాభ్యసన సామగ్రి, మూల్యాంకనం తదితర అంశాల రూపకల్పను విధిగా చేసుకోని ప్రణాళికబద్ధంగా పాఠ్యాంశాల విద్యా బోధన కొనసాగించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం తెల్కపల్లి మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి, చిన్న ముద్దునూరు ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామ్ రెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలకు ఉదయం 9 గంటల ప్రార్థన సమయానికి డిఈఓ రమేష్ కుమార్ హాజరై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు అందించారు. అనంతరం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని నాగనూల్ మండల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్న బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండే కూరగాయలను డిఇఓ పరిశీలించారు. వండేందుకు సిద్ధంగా ఉంచిన కూరగాయల నాణ్యతను పరిశీలించారు. కోడిగుడ్లు బాగున్నాయో, చెడిపోయాయో అని తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆహార పదార్థాలు, భోజనం వండేందుకు వినియోగించే పదార్థాలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. స్టోర్ రూమ్ లో సరుకులు, వాటిని కలుషితం కాకుండా జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. కల్తీ, నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. విద్యార్థినులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య గురించి డిఇఓ ఆరా తీశారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరియల్ అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. రానున్న ఇంటర్మీడియట్ పదో తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించే లా కృషి చేయాలని డిఈఓ సూచించారు.

## మొబైల్ వాహనాన్ని ప్రారంబించిన ఎస్.ఈ. సంజీవరెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలో విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు త్వరితగతిన విద్యుత్ సమస్యలు నివారించేందుకు ఈ శాఖ సి.ఎం.డి. ముషారఫ్ అలీ చోరవతో జిల్లా కు మొబైల్ వాహనం రావటం జరిగిందని ఎస్.ఈ. సంజీవరెడ్డి తెలిపారు. ఈ వాహనాన్ని బుధవారం ఉదయం స్థానిక ఎస్.ఈ. సంజీవరెడ్డి ప్రారంబించారు. అకాస్మాత్తుగా వచ్చే ప్రకృతి విపత్తులు వల్ల వచ్చె ఈదురుగాలులకు విద్యుత్ అంతరాలు ఏర్పడినప్పుడు వెంటనే నివృత్తి చేసేందుకుగాను ఈ మొబైల్ వాహనం ఉపయోగపడుతుందని ఎస్.ఈ. సంజీవరెడ్డి తెలిపారు. ప్రజలకు అంతరాయాం లేకుండా నిరంతరం విద్యుత్ సరపరా ఉండేందుకు ఈ వాహనం తోడ్పడుతుందని ఎస్.ఈ .అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. శ్రీనివాస్, ఏడిఈ శ్రీనివాస్, ఎం.ఆర్.టి. ఏఈ అశోక్, ఎం.ఎన్.పి. ఏఈ విజయభాస్కర్, నారాయణపేట ఏఈ. మహేష్ గౌడ్, జెఏఓ గోవింద్, నూనె రఘు, విద్యుత్ జిల్లా కాంట్రాక్టర్ ల అధ్యక్షుడు పోలెమోని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్

గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు

నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757